VASANTH KUMAR
Director
Victoria Consultants
Overseas Educational Services
(Australia, Canada, U.K, U.S.A, New Zealand)
1-10-3, Ashok Nagar, Hyderabad-20. INDIA
91(40) 27628194, 27674037
victoria.ashoknagar@gmail.com
www.victoriaoverseas.com
AAERI QEAC No. E334


PRAJA PRASHNA
# ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక
సంపుటి: 5 సంచిక: 112, పేజీలు - 08
శనివారం, సెప్టెంబర్ 27, 2025 వెల: 5 రూ/.
హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD

- Host On Your Domain
- Hosting / Admin Panel
- Page Builder / Social Links
- Responsive Design
- Advertisement Spaces
- Search Engine Optimization
- XML Sitemap
- Automatic Software Updates
Publish Your Newspaper/Website Online
Contact Us : 9666136456

# జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కులాల లెక్కలేంటీ.?

## - బీసీ వర్సెస్ ఓసీ పోరుగా మారుతుందా.?

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాజకీయాల్లో జూబ్లీహిల్స్ ఉపఎన్నికలు గతంలో ఎన్నడూ లేని విధంగా తీవ్ర ఉత్కంఠ రేపుతున్నాయి. సిట్టింగ్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అకాల మృతితో ఉప ఎన్నిక అనివార్యమైంది. త్వరలో నోటిఫికేషన్ విడుదల కాబోతోంది. ఇప్పటికే ప్రధాన పార్టీలలో ఎమ్మెల్యే సీటు కోసం పోటీ పీక్స్ కు చేరుకుంది. తాజాగా బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్ధిగా సిట్టింగ్ ఎమ్మెల్యే, దివంగత నేత మాగంటి గోపీనాథ్ భార్య సునీతకు టిక్కెక్ ఖారారు చేసింది బిఆర్ఎస్. ఇక మిగిలింది కాంగ్రెస్, బిజెపి వంతు. ఇప్పటికే బిసి అజెండాతో ముందుకెళ్తున్నట్లు ప్రకటించిన అధికార కాంగ్రెస్ పార్టీ, బిసి అభ్యర్థినే జూబ్లిహిల్స్ ఎమ్మెల్యే బరిలో దింపేందుకు సిద్దమైంది. ముందస్తు వ్యూహంలో భాగంగా మైనర్టీలను బుజ్జగించే మాస్టర్ ప్లాన్‌తో అజారుద్దీన్‌కు ఎమ్మెల్సీ ఇచ్చింది. అంతకు ముందు వరకూ తనకే జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే టిక్కెట్ అంటూ పబ్లిక్‌గా ప్రకటనలు చేసే అజారుద్దీన్‌ను అలా కట్టడి చేయగలిగింది కాంగ్రెస్ అధిష్టానం. ఇప్పుడు మిగిలింది బిసి అభ్యర్థిని ప్రకటించడం మాత్రమే. అయితే ఇక్కడే కాంగ్రెస్ కు అస్సలు కష్టాలు మొదలయ్యాయి. జూబ్లీహిల్స్ సీటు కోసం కాంగ్రెస్‌లో ఇప్పటికే స్దానిక నేత నవీన్ యాదవ్ పోటీపడుతుంటే, తాజాగా తెరపైకి మాజీ ఎంపీ, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్ నేను సైతం అంటూ పోటీలోకి దూసుకొచ్చారు. వీరిద్దరికీ తోడు గౌడ సామాజికవర్గం నుంచి మురళీ గౌడ్ పోటీపడుతున్నారు. జూబ్లీహిల్స్ నియోజవర్గంలో మొత్తం ఓటర్లు 3,92,669 మంది ఉండగా వారిలో యాదవులు, మున్నూరు కాపు, పద్మశాలి, గౌడ ఇలా మొత్తంగా 11 బిసి ఉపకులాల ఓట్లన్నీ కలిపి 1,41,726 మంది ఓటర్లున్నారు. ఈ మొత్తం ఉపకులాల్లో అధికంగా మున్నూరు కాపుల ఓట్లు 20,803 మంది ఉండగా, ఎమ్మెల్యే సీటు కోసం ప్రధాన పోటీలో ఉన్న అభ్యర్థులు మాత్రం యాదవ సామాజిక వర్గానికి చెందిన వారు కావడం ఇక్కడ ప్రధాన ట్విస్ట్ గా చెప్పవచ్చు. మున్నూరు కాపుల నుంచి దానం నాగేందర్ పేరు మొదట్లో వినిపించినప్పటికీ, పార్టీ ఫిరాయింపు చిక్కుల్లో ఉన్న దానం జూబ్లీహిల్స్ వైపు చూసే అవకాశాలు దాదాపు లేనట్టే. ఈ నియోజవర్గంలో బిసి ఓటర్లలో యాదవ సమాజిక వర్గం ఓట్లు 15వేలకుపైగా ఉంటాయి. కానీ ఇతర కులాలో జనాకార్షక నేతలు లేకపోవడంతో బిసిలో ఈసారి సీటు యాదవ సామాజిక వర్గాన్ని వరించే అవకాశాలు ఎక్కువగా




2లో..

# ఒక్కో మహిళ అకౌంట్లో రూ.10వేలు

## - మహిళలకు మోదీ దసరా గిఫ్ట్



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ప్రధాని మోదీ మరో ఆకర్షణీయ పథకం ప్రారంభించారు. త్వరలో జరిగే పలు రాష్ట్రాల ఎన్నికల పైన మోదీ ప్రత్యేకంగా ఫోకస్ చేసారు. అందులో భాగంగా మహిళా ఓట్ బ్యాంక్ పైన గురి పెట్టారు. వచ్చే నెలలో బీహార్ ఎన్నికల షెడ్యూల్ విడుదల కానుంది. సమయంలో ఆ రాష్ట్రంలో ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన పథకాన్ని ప్రధాని మోదీ ప్రారంభించారు. మహిళల సంక్షేమం కోసం డబుల్ ఇంజన్ సర్కార్ తీసుకుంటున్న చర్యలను వివరించారు. బీహార్ లో ఎన్నికల ముహూర్తం దగ్గర పడింది. వచ్చే నెల తొలి వారంలోనే ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేయనుంది.

2లో..

# స్థానిక సంస్థల ఎన్నికలో 42 శాతం రిజర్వేషన్స్

## - జీవో విడుదల చేసిన తెలంగాణ ప్రభుత్వం

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ వర్గాలకు అధిక ప్రాధాన్యం కల్పిస్తూ చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం జీవో నంబర్ 9ను విడుదల చేస్తూ బ్యాక్‌వర్డ్ క్లాస్ వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ కేటాయించింది. ఈ నిర్ణయం భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 40లో పేర్కొన్న రాష్ట్ర విధానాలకు అనుగుణంగా తీసుకోవడం విశేషం. గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖలు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ఇప్పటికే సమగ్ర ప్రణాళిక సిద్ధం చేశాయి. జిల్లాల వారీగా జిల్లా పరిషత్ సీఈఓలు, జిల్లా పంచాయతీ అధికారులతో సమీక్షలు పూర్తిచేశారు. ఎన్నికల

2లో..

# జూబ్లీహిల్స్ బరిలో మాగంటి సునీత

## - బీఆర్ఎస్ అభ్యర్థిగా ప్రకటించిన కేసీఆర్

2లో..




# ఏపీలో ఉద్యోగాల జాతర..

## మౌలిక వసతుల్లో మేం నంబర్ 2

- మన ప్రభుత్వంలో 15 నెలల్లో 4.71 లక్షల ఉద్యోగాలు ఇచ్చామన్న సీఎం
- రాష్ట్రంలో రూ.1.5 లక్షల కోట్ల విలువైన హైవే పనులు
- 2026 ఆగస్టు నాటికి భోగాపురం ఎయిర్‌పోర్టు నిర్మాణం పూర్తి
- ఉద్యోగాల వివరాలతో త్వరలో ప్రత్యేక పోర్టల్ ఏర్పాటు

అమరావతి (ప్రశ్న న్యూస్) రాష్ట్రంలో పెట్టుబడులు, మౌలిక సదుపాయాల కల్పన, ఉపాధి అవకాశాలపై నేడు శాసనసభలో ఏపీ సీఎం చంద్రబాబు ప్రసంగించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం 15 నెలల కాలంలోనే రాష్ట్రంలోని వివిధ రంగాల్లో మొత్తం 4,71,574 మందికి ఉద్యోగాలు కల్పించినట్లు వివరించారు. మెగా డీఎస్సీ ద్వారా 15,941 మంది ఉపాధ్యాయులను, ప్రభుత్వంలోని ఇతర శాఖల్లో 9,093 మందిని, పోలీస్ విభాగంలో 6,100 మందిని నియమించినట్లు తెలిపారు. వీటితో పాటు స్కిల్ డెవలప్‌మెంట్,

2లో..



# హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో భారీ వర్షం

## - మూసారాంబాగ్ బ్రిడ్జి మూసివేత



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం సాయంత్రం మరోసారి కుండపోత కురిసింది. పలుచోట్ల కురిసిన భారీ వర్షానికి నగర వాసులు తడిసి ముద్దయ్యారు. వివిధ పనులపై బయటకు వచ్చిన వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. బేగంబజార్, కోఠి, నాంపల్లి, హిమాయత్ నగర్, ఖైరతాబాద్, ట్యాంక్ బండ్, సికింద్రాబాద్ తదితర ప్రాంతాల్లో రోడ్లు వర్షపు నీటితో జలమయమయ్యాయి. రోడ్లపై వరద నీటితో వాహనదారులు, బాటసారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

### మూసారాంబాగ్ బ్రిడ్జి పై నుంచి మూసీ వరద

భారీ వర్షం కారణంగా మూసారాంబాగ్ బ్రిడ్జి పై నుంచి మూసీ వరద ఉధృతంగా ప్రవహిస్తోంది. ఈ నేపథ్యంలో మూసారాంబాగ్ బ్రిడ్జిపైకి వాహనాలు రాకుండా పోలీసులు, రెవెన్యూ అధికారులు నిలిపివేశారు. భారీ వర్షాలకు ఉస్మాన్ సాగర్ నిండిపోవడంతో పైనుంచి నీటిని దిగువ ప్రాంతాలకు విడుదల చేయడంతో అంబర్‌పేటలోని మూసారాంబాగ్ బ్రిడ్జిపై నుంచి వరద నీరు ప్రవహిస్తోంది.

2లో..

# అమరావతిలో ఇండియా ఇంటర్నేషనల్ లీగల్ యూనివర్సిటీ



## - శాసనసభలో బిల్లుకు ఆమోదం

- 2025-26 విద్యా సంవత్సరం నుంచే ప్రవేశాల ప్రక్రియ ప్రారంభం
- స్థానిక విద్యార్థులకు 20 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ చట్టం
- ప్రైవేటు వర్సిటీల ఏర్పాటుకు అడ్డంకిగా ఉన్న నిబంధనల సవరణ
- అసెంబ్లీలో రెండు కీలక బిల్లులను ప్రవేశపెట్టిన మంత్రి నారా లోకేశ్

అమరావతి (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా రంగంలో రాష్ట్ర ప్రభుత్వం కీలకమైన ముందడుగు వేసింది. రాజధాని అమరావతిలో ప్రతిష్ఠాత్మక 'ఇండియా ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ లీగల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్' ఏర్పాటుకు శాసనసభ ఆమోదం తెలిపింది. వచ్చే విద్యా సంవత్సరం (2025-26) నుంచే ప్రవేశాల ప్రక్రియ ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. అదే సమయంలో, రాష్ట్రానికి మరిన్ని ప్రైవేటు విశ్వవిద్యాలయాలను ఆకర్షించేందుకు వీలుగా నిబంధనలను సరళీకరిస్తూ ప్రవేశపెట్టిన సవరణ బిల్లు కూడా ఏకగ్రీవంగా ఆమోదం పొందింది. శుక్రవారం శాసనసభలో రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ ఈ రెండు కీలక బిల్లులను ప్రవేశపెట్టారు.

### అమరావతి కేంద్రంగా న్యాయ విద్య, పరిశోధనలు

ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ, "రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ వ్యక్తిగతంగా చొరవ తీసుకుని ఆంధ్రప్రదేశ్‌కు ఇండియా ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ లీగల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ మంజూరు

2లో..

# లగ్జరీ కార్ల కేసులో ఈడీ సోదాలు

## - అరెస్టు చేసుకోవచ్చని కేటీఆర్ సవాల్

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) లగ్జరీ కార్లను స్మగ్లింగ్ చేసి సెకండ్ హ్యాండ్ పేరుతో అమ్మి ప్రభుత్వానికి కోట్ల రూపాయల జీఎస్టీ ఎగవేశారన్న కేసులో కార్ల డీలర్ గా ఉన్న బషరత్ ఖాన్ అనే వ్యక్తి ఇళ్లు,కార్యాలయాల్లో ఈడీ సోదాలు నిర్వహించింది. హైదరాబాద్ లో 'కార్ లాంజ్' పేరుతో సెకండ్ హ్యాండ్ కార్ల షోరూమ్ నిర్వహిస్తున్న బషరత్ ఖాన్ మే 2025లో డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డిఆర్ఐ) అరెస్టు చేసింది. అతను యూఎస్ఏ, జపాన్ నుంచి లగ్జరీ కార్లు రోల్స్ రాయిస్, హమ్మర్ ఈవీ, ల్యాండ్ క్రూజర్ వంటివి దుబాయ్, శ్రీలంక రూట్‌లో తీసుకొచ్చి సెకండ్ హ్యాండ్ కార్లుగా చూపి ప్రభుత్వానికి 25 నుంచి 100 కోట్ల పన్ను ఎగ్గొట్టినట్లుగా ఆరోపణలు ఉన్నాయి. 30కి పైగా కార్లు ఇంపోర్ట్ చేసుకుని వీఐపీలకు

2లో..

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్‌కే గెలుపు అవకాశాలు

- ప్రతి అంశం పార్టీకి అనుకూలంగా ఉందని వ్యాఖ్య
- కార్యకర్తలను అప్రమత్తం చేసి ఓటర్లలో అవగాహన కల్పించాలన్న కేసీఆర్
- కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల విశ్వాసం కోల్పోయిందన్న కేసీఆర్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో త్వరలో జరగనున్న జూబ్లీహిల్స్ ఉపఎన్నికపై రాష్ట్ర రాజకీయాల్లో వేడి చెలరేగుతోంది. ఈ ఎన్నికలో బీఆర్ఎస్ ఘనవిజయం సాధించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ధీమా వ్యక్తం చేశారు. దీని కోసం బీఆర్ఎస్ ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తోందన్నారు. శుక్రవారం ఎర్రవెల్లి ఫార్మ్‌హౌస్‌లో పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, మాజీ

2లో..

# తెలంగాణ రాష్ట్ర డీజీపీగా శివధర్ రెడ్డి నియామకం

- డీజీపీగా నియమిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు
- సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అపాయింట్‌మెంట్ ఆర్డర్
- అక్టోబర్ 1న బాధ్యతలు స్వీకరించనున్న శివధర్ రెడ్డి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్ర నూతన డీజీపీగా శివధర్ రెడ్డి నియమితులయ్యారు. ప్రస్తుతం ఇంటెలిజెన్స్ చీఫ్‌గా విధులు నిర్వహిస్తున్న శివధర్ రెడ్డిని డీజీపీగా నియమిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఆయన అక్టోబర్ 1వ తేదీన బాధ్యతలు స్వీకరించనున్నారు. హైదరాబాద్‌లో జన్మించిన శివధర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం తూలేకలాన్ గ్రామానికి చెందినవారు. ప్రాథమిక విద్య నుంచి ఉన్నత విద్య వరకు హైదరాబాద్‌లోనే అభ్యసించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి ఎల్ఎల్‌బీ పూర్తి చేసి కొంతకాలం న్యాయవాదిగా ప్రాక్టీస్ చేశారు. అనంతరం సివిల్ సర్వీసెస్ పరీక్షల్లో ఉత్తీర్ణులయ్యారు. 1994లో ఆయన ఐపీఎస్ సర్వీసులో చేరారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఏఎస్పీగా పలు జిల్లాల్లో పనిచేశారు. 2014-16 మధ్య తెలంగాణ రాష్ట్రానికి మొదటి ఇంటెలిజెన్స్ చీఫ్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. 2016లో నయీం ఎన్‌కౌంటర్ ఆపరేషన్ ఆయన హయాంలోనే జరిగినట్లు తెలుస్తోంది. ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షణ దళంలో భాగంగా యునైటెడ్ నేషన్స్ మిషన్ ఇన్ కొసావోలో కూడా శివధర్ రెడ్డి పనిచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఏసీబీ అడిషనల్ డైరెక్టర్‌గా, డైరెక్టర్‌గా సేవలందించారు. 2023లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆయన తిరిగి ఇంటెలిజెన్స్ చీఫ్‌గా నియమితులయ్యారు.

## జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో

# కులాల లెక్కలేంటీ.?

ఉన్నట్లు పొలిటికల్ టాక్ నడుస్తోంది. కమ్మ, రెడ్డి, ఆంధ్రా కాపు, వెలమ ఇలా వివిధ ఓసీ ఉప కులాలతో కలిపి జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఓసీ ఓటర్లు మొత్తం 67,480 మంది ఉన్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యే దివంగత మాగంటి గోపీనాథ్ సైతం ఓసీ సామాజిక వర్గానికి చెందిన నేత, ఈయన మూడుసార్లు ఇదే నియోజకవర్గం నుంచి గెలుపొందారు. అంతకు ముందు ఈ నియోజకవర్గం నుంచి గెలిచిన విష్ణువర్ధన్ రెడ్డి సైతం ఓసీ సామాజిక వర్గానికి చెందిన వాడే కావడంతో వరుసగా నాలుగు సార్లు ఈ నియోజవర్గం నుంచి ఓసీ అభ్యర్థి ఎమ్మెల్యేగా గెలుపొందారు. తాజాగా అధికార కాంగ్రెస్ పార్టీ బిసి అభ్యర్థిని పోటీలోకి దించడంతో బిసి వర్సెస్ ఓసీ కులాల మధ్య గట్టి పోటీ ఉండే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. బిసిల తరువాత ఇక్కడ ముస్లిం మైనార్టీ ఓట్లు 96,546మందితో రెండో స్థానంలో ఉన్నప్పటికీ ఈసారి బరిలో ఓసీ అభ్యర్థి పేరు తెరపైకి రాకపోవడంతో మైనార్టీ ఓటర్లే అభ్యర్థుల గెలుపోటములు డిసైడ్ చేసే ఫ్యాక్టర్ గా చెప్పవచ్చు. బిజెపి సైతం తామేం తక్కువ కాదంటూ జూబ్లీహిల్స్ సీటు సొంతం చేసుకునేందుకు విశ్వప్రయత్నాలు చేస్తోంది. అభ్యర్థి ఎవరు అనేది ఓ క్లారిటీ రానప్పటికీ బిజెపి మాత్రం మా లెక్కలు మాకున్నాయంటూ దూసుకుపోతోంది. ఇలా సింపథీ వర్కవుట్ అవుతుందనే ఆశతో బిఆర్ఎస్ ఉంటే, బిసి నినాదం గెలుపు తెచ్చిపెడుతుందనే ధీమాతో కాంగ్రెస్ ఉంది. ఈ నేపథ్యంలో రెండు దశాబ్దాల తరువాత జూబ్లీహిల్స్ నియోజవకర్గంలో బిసి వర్సెస్ ఓసీ కులాల మధ్య హోరాహోరీ పోరు రసవత్తరంగా మారింది.

# ఒక్కో మహిళ అకౌంట్లో రూ.10వేలు

దీంతో, మహిళా సాధికారత, స్వయం ఉపాధి కల్పించేందుకు రూ.7,500 కోట్లతో రూపొందించిన ఈ పథకాన్ని ప్రధాని ఢిల్లీ నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. ఇందులో భాగంగా ఒక్కొక్కరికీ రూ.10 వేలు చొప్పున 75 లక్షల మంది మహిళల ఖాతాల్లోకి డబ్బు జమ కానుంది. అనంతరం మాట్లాడిన మోదీ గతంలో ఆర్జేడీ పాలనలో మహిళలు చాలా బాధలు పడ్డారని, వారికి రక్షణ లేకుండా పోయిందని ఆరోపించారు. వారి పాలనలో శాంతిభద్రతలు దయనీయంగా ఉండేవని డబుల్ ఇంజిన్ సర్కార్ వచ్చాక పరిస్థితులు మెరుగుపడ్డాయని ప్రధాని చెప్పుకొచ్చారు.కాగా, బీహార్‌లో మరోసారి ఆర్జేడీ అధికారంలోకి రాకుండా చూసుకోవాలని మహిళలకు ప్రధాని కోరారు. ఈ పథకం గురించిన తనకు చెప్పినప్పుడు దాని విజన్‌ను చూసి తాను చాలా సంతోషించినట్లు ప్రధాని పేర్కొన్నారు. ప్రతి కుటుంబం నుంచి ఒక మహిళ కచ్చితంగా ఈ పథకం వల్ల ప్రయోజనాన్ని పొందుతుందని వివరించారు. ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన పథకం, కేంద్ర లఖ్‌పతి దీదీ అభియాన్‌కు కొత్త బలాన్ని ఇస్తుందని ప్రధాని ఆకాంక్షించారు. ఈ పథకాల ద్వారా ప్రతి కుటుంబంలోని ఒక మహిళకు, ఆమెకు నచ్చిన జీవనోపాధి కార్యకలాపాల కోసం ఆర్థిక సాయం అందిస్తారని చెప్పారు. దీని వల్ల ఆమెకు సామాజిక సాధికారత, ఆర్థిక స్వాతంత్ర్యం లభిస్తాయి. ఈ స్కీమ్లో మొదటగా ప్రతి లబ్ధిదారుకు ప్రత్యక్ష ప్రయోజన బదిలీ కింద రూ.10వేలు అందిస్తారని చెప్పారు. తదుపరి దశల్లో వారు రూ.2 లక్షల వరకు ఆర్థిక సాయం పొందే అవకాశం ఉంటుందని ప్రధాని వెల్లడించారు.

## ఏపీలో ఉద్యోగాల జాతర..

# మౌలిక వసతుల్లో మేం నంబర్ 2

జాబ్ మేళాల ద్వారా 92,149 మందికి, వర్క్ ఫ్రం హోం అవకాశాల ద్వారా మరో 5,500 మందికి ఉపాధి లభించిందన్నారు. ప్రైవేట్ రంగంలో పరిశ్రమలు, ఐటీ, పర్యాటకం, ఫుడ్ ప్రాసెసింగ్ వంటి రంగాల ద్వారా అత్యధికంగా 3,48,891 మందికి ఉద్యోగాలు వచ్చాయని పేర్కొన్నారు. ఎవరు, ఎక్కడ, ఏ రంగంలో ఉద్యోగం పొందారనే పూర్తి వివరాలతో త్వరలోనే ఒక పోర్టల్ ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా తొలి తరం యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే తమ లక్ష్యమని పునరుద్ఘాటించారు.

### మౌలిక వసతుల్లో దూకుడు

రాష్ట్ర సమగ్రాభివృద్ధికి మౌలిక సదుపాయాల కల్పనే కీలకమని ముఖ్యమంత్రి అన్నారు. హైవేల నిర్మాణంలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ రెండో స్థానంలో ఉందని, ప్రస్తుతం రాష్ట్రంలో రూ.1.5 లక్షల కోట్ల విలువైన పనులు జరుగుతున్నాయని తెలిపారు. స్థానిక అవసరాలు, ట్రాఫిక్ పరిస్థితులను బట్టి రోడ్ల నిర్మాణం చేపడుతున్నామన్నారు. రైల్వే రంగంలో రాష్ట్రంలో 145 రకాల పనులు పురోగతిలో ఉన్నాయని, హైదరాబాద్–బెంగళూరు, హైదరాబాద్–చెన్నై మధ్య హైస్పీడ్ ఎలివేటెడ్ కారిడార్ల ఏర్పాటుపై చర్చలు జరుగుతున్నాయని వెల్లడించారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే విశాఖపట్నం రైల్వే జోన్‌ను ప్రారంభించి, ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించామని గుర్తుచేశారు.

### పోర్టులు, ఎయిర్‌పోర్టులతో ఆర్థిక ప్రగతి

లాజిస్టిక్స్ రంగంలో రూ.2.5 లక్షల కోట్ల పెట్టుబడులకు అవకాశం ఉందని చంద్రబాబు తెలిపారు. కార్గో రవాణాలో గుజరాత్ తర్వాత మన రాష్ట్రమే ఉందని, కొత్తగా రానున్న నాలుగు పోర్టుల నిర్మాణంతో ఈ సామర్థ్యం మరింత పెరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. పోర్టుల నిర్మాణానికి నిర్దిష్ట లక్ష్యాలు పెట్టుకుని పనిచేస్తున్నామని చెప్పారు. మత్స్యకారుల కోసం ఫిషింగ్ హార్బర్లు, ఫిష్ ల్యాండింగ్ కేంద్రాలు నిర్మిస్తున్నామని, జల రవాణా కోసం ఇన్‌లాండ్ మార్గాలను అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. విమానయాన రంగం గురించి మాట్లాడుతూ, భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని 2026 ఆగస్టు నాటికి పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ప్రయాణికుల డిమాండ్‌కు అనుగుణంగా రాష్ట్రంలోని ఇతర ఎయిర్‌పోర్టులలో టెర్మినళ్లు, రన్‌వేలను విస్తరిస్తామని ఆయన సభకు వివరించారు. నియోజకవర్గాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులపై ఎమ్మెల్యేలు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు. దసరా ఉత్సవాల విషయంలో విజయవాడ నగరాన్ని దేశంలోనే ప్రఖ్యాతి గాంచిన కోల్‌కతా, మైసూరు నగరాల సరసన నిలబెడతామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. రాష్ట్ర పర్యాటక రంగంలో విజయవాడ దసరా వేడుకలను ఒక ముఖ్యమైన ఆకర్షణగా తీర్చిదిద్దుతామని, ఇందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆయన స్పష్టం చేశారు.

# జూబ్లీహిల్స్ బరిలో మాగంటి సునీత

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి జరగనున్న ఉప ఎన్నికలో పోటీ చేసే తమ పార్టీ అభ్యర్థిని బీఆర్ఎస్ ఖరారు చేసింది.

దివంగత సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అర్ధాంగి మాగంటి సునీతను అభ్యర్థిగా నిలబెడుతున్నట్లు పార్టీ అధినేత కేసీఆర్ అధికారికంగా ప్రకటించారు. మాగంటి గోపీనాథ్ ఆకస్మిక మరణంతో జూబ్లీహిల్స్‌లో ఉప ఎన్నిక అనివార్యమైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో పార్టీలో సీనియర్ నేతగా, నియోజకవర్గ ప్రజల మన్ననలు పొందిన గోపీనాథ్ కుటుంబానికే ప్రాధాన్యత ఇవ్వాలని బీఆర్ఎస్ నాయకత్వం నిర్ణయించింది. పార్టీకి, జూబ్లీహిల్స్ ప్రజలకు మాగంటి గోపీనాథ్ అందించిన సేవలను గౌరవిస్తూ, ఆయన భార్యకు టికెట్ కేటాయించినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. నియోజకవర్గ ప్రజల ఆకాంక్షలు, పార్టీ శ్రేణుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాతే కేసీఆర్ ఈ నిర్ణయం తీసుకున్నారని తెలుస్తోంది. ఈ నిర్ణయం ద్వారా మాగంటి గోపీనాథ్ కుటుంబానికి పార్టీ అండగా నిలుస్తుందనే బలమైన సంకేతాలను పంపినట్లయింది. జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల బీఆర్ఎస్ అభ్యర్థిగా తనపై విశ్వాసం ఉంచి పార్టీ అవకాశం కల్పించినందుకు మాగంటి సునీత కృతజ్ఞతలు తెలిపారు. తనను అభ్యర్థిగా ప్రకటించిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ, పార్టీ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజల మద్దతు, ఆశీర్వాదం తనకు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.

## స్థానిక సంస్థల ఎన్నికలో

# 42 శాతం రిజర్వేషన్స్

నిర్వహణలో భాగంగా రిటర్నింగ్ అధికారులు, చెక్‌పోస్టులు, లాజిస్టిక్స్ వంటి అంశాలను ఎంపీడీవోలు ఖరారు చేశారు. గురువారం రాత్రి నుంచే పంచాయతీరాజ్ ఉన్నతాధికారులు ఈ సమాచారాన్ని క్షేత్రస్థాయిలోని అధికారులకు అందజేశారు. ఇక ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది ఎవరూ సెలవులు తీసుకోకుండా ఉండాలని ప్రత్యేక ఆదేశాలు జారీ అయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా బీసీ వర్గాల నుంచి ఈ నిర్ణయానికి విశేషమైన స్పందన లభిస్తోంది. ఈ రిజర్వేషన్ రాజకీయ భాగస్వామ్యానికి మాత్రమే కాకుండా గ్రామీణ మరియు పట్టణ స్థానిక సంస్థల అభివృద్ధిలో బీసీల పాత్రను బలపరిచే దిశగా ఉంటుందని ప్రజలు భావిస్తున్నారు. బీసీ రిజర్వేషన్ పెంపు, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు మరిన్ని అవకాశాలు అందించడంతో సమాజంలోని వెనుకబడిన వర్గాల సాధికారతకు ఇది పెద్ద అడుగుగా నిలవనుంది. తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం సామాజిక న్యాయం, సమాన అవకాశాల దిశగా మరో కీలక ముందడుగుగా అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# హైదరాబాద్లో పలు ప్రాంతాల్లో భారీ వర్షం

దీంతో కాచిగూడ ట్రాఫిక్ పోలీసులు బ్రిడ్జిపై బారికేడ్లను ఏర్పాటు చేసి వాహనాలను పూర్తిగా నిలిపివేశారు. దిల్‌సుఖ్‌నగర్ వైపు నుంచి వచ్చే వాహనాలను గోల్నాక కొత్త వంతెన వైపు దారి మళ్లించారు.

### జంట జలాశయాల్లోకి భారీగా వరద

ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు జంట జలాశయాలైన ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్లోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. ఈసా, మూసీ నదుల నుంచి పెద్ద ఎత్తున వరదనీటి ప్రవాహం జంట జలాశయాల్లోకి చేరడంతో అవి నిండుకుండలా మారాయి. గంటగంటకు వరద పెరుగుతుండటంతో జలమండలి అధికారులు రెండు జలాశయాల గేట్లను ఎత్తి మూసీ కాలువలోకి విడుదల చేస్తున్నారు. సాయంత్రం 4 గంటల వరకు ఉస్మాన్ సాగర్ 11 గేట్లు 7 ఎడుగుల మేర ఎత్తి 7,986 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు.

### హిమాయత్ సాగర్ 6 గేట్లు ఎత్తివేత

హిమాయత్ సాగర్ ఆరు గేట్లు మూడు అడుగుల మేర ఎత్తి 6,103 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. దీంతో మూసీలో వరద ప్రవాహం ఎక్కువైంది. నార్సింగి– మంచిరేవుల వద్ద రహదారిపై వరద నీరు పోటెత్తడంతో ఆ రూట్లో రాకపోకలను అధికారులు నిలిపివేశారు. పురానాపూల్, చాదర్ ఘాట్, ముసారాంబాగ్ వద్ద మూసీ నది ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. మూసీకి వరద ప్రవాహం పోటెత్తడంతో పరివాహక ప్రాంతాల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని అధికారులు ఆదేశాలను జారీ చేశారు. అఫ్జల్ గంజ్ వద్ద శివాజీ బ్రిడ్జి కింద భూలక్ష్మి ఆలయ సమీపంలో నివసిస్తున్న 55 కుటుంబాలను గోడె–కి–ఖబర్ ప్రాంతంలోని కమ్యూనిటీ హాల్లోకి తరలించారు.గ్రేటర్ హైదరాబాద్‌లో వర్షాలతోపాటు మూసీలో వరద ప్రవాహాన్ని ఎప్పటికప్పుడు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కర్ణన్ అధికారులతో సమీక్షిస్తూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అలాగే జలమండలి ఎండీ కూడా జంట జలాశయాల్లో వరద నీటి విడుదలపై వివరాలను ఆరా తీస్తూ సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నారు. వచ్చే రెండు రోజులపాటు జలమండలిలో సిబ్బంది, అధికారులకు సెలవులను రద్దు చేసినట్లు ఎండీ అశోక్ రెడ్డి వెల్లడించారు. సెలవులో ఉన్న ఉద్యోగులంతా వెంటనే విధుల్లోకి చేరాలని ఆదేశించారు

# లగ్జరీ కార్ల కేసులో ఈడీ సోదాలు

అమ్మాడని ఈడీ గుర్తించింది.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కుటుంబసభ్యుల పేరుతో ఉన్న కంపెనీ ద్వారా రిజిస్టర్ నంబర్ టీజీ09డీ6666తో ఉన్న ల్యాండ్ క్రూయిజర్‌ను బషరత్ ఖాన్ నుంచి కొనుగోలు చేశారని ఈడీ గుర్తించింది. ఈ విషయాన్ని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ బయటపెట్టారు. బషరత్ ఖాన్ ఇంటరోగేషన్‌లో కేటీఆర్ కుటుంబానికి అమ్మిన కార్ల గురించి చెప్పాడని ఆ కార్లను బ్లాక్ మనీతో కొన్నారా అని బండి సంజయ్ ప్రశ్నించారు. ఈ అంశంపై మీడియా సమావేశంలో కేటీఆర్ ను జర్నలిస్టులు ప్రశ్నించారు. కేటీఆర్ ఈ అంశంపై స్పందించారు. తాను తప్పు చేయలేదని అరెస్టు చేసుకుంటే చేసుకోవచ్చని అన్నారు. తాను అరెస్టు కావడానికి సిద్ధంగా ఉన్నానని అన్నారు. ఆర్‌ఎస్ బ్రదర్స్ అంటే రేవంత్, సంజయ్ సోదరులు ఎన్ని కుట్రలు చేసిన తప్పు చేయని తనను ఏమీ చేయలేరని స్పష్టం చేశారు. అయితే ఆ కారును బషరత్ ఖాన్ దగ్గర కొన్నారా లేదా అన్నది మాత్రం కేటీఆర్ చెప్పలేదు. అలాంటి కార్లను దిగుమతి చేసుకోవాలంటే వంద శాతం పన్నులు కట్టాల్సి ఉంటుంది. అంటే రెండు కోట్ల రూపాయలకు రెండు కోట్ల పన్నులు చెల్లించాల్సి ఉంటుంది .కానీ పన్నులు లేకుండా తీసుకు వచ్చి తక్కువ రేటు సెకండ్ హ్యాండ్ పేరుతో అమ్మేయడం వల్ల ఆ టాక్స్ ను ఎగ్గొట్టవచ్చు.ఇప్పుడు ఈడీ కార్లు అమ్మిన బషరత్ ఖాన్ ఇల్లు, కార్యాలయాల్లో సోదాలు నిర్వహించింది. ఆయన వద్ద ఉన్నకారు ఎట్ హోం హాస్పిటాలిటీ సర్వీసెస్ అనే పేరు మీద రిజిస్టర్ అయి ఉందని ఈడీ గుర్తించినట్లుగా బండి సంజయ్ చెబుతున్నారు. ఈ కంపెనీలో ఓ డైరక్టర్లు గా కేటీఆర్‌తోపాటు కల్వకుంట్ల శైలిమ ఉన్నారు. కేటీఆర్ తోపాటు ఆయన సతీమణి ఈ కంపెనీలో డైరక్టర్ గా ఉండటంతో ఈ లావాదేవీపైనా ఈడీ దృష్టి పెట్టే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. ఈ సమయంలో కేటీఆర్ అరెస్టు చేసుకుంటే చేసుకోవచ్చని సవాల్ చేయడం ఆసక్తికరంగా మారింది.

## అమరావతిలో ఇండియా ఇంటర్నేషనల్

# లీగల్ యూనివర్సిటీ

చేయించారు. ఇందుకు శాసనసభ తరఫున ఆయనకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాం" అని అన్నారు. ఈ విశ్వవిద్యాలయాన్ని అమరావతిలో ఏర్పాటు చేయాలని నిర్ణయించామని, దీనికి 55 ఎకరాల భూమిని చదరపు మీటర్‌కు రూపాయి నామమాత్రపు లీజుపై కేటాయించామని వివరించారు. ఈ విశ్వవిద్యాలయం కేవలం న్యాయ విద్యకే పరిమితం కాకుండా, పీజీ, పీహెచ్‌డీ వంటి ఉన్నత స్థాయి పరిశోధనలకు ఒక ప్రధాన కేంద్రంగా అభివృద్ధి చేయాలన్నదే తమ లక్ష్యమని లోకేశ్ స్పష్టం చేశారు.బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇప్పటికే గోవాలో ఇలాంటి సంస్థ విజయవంతంగా నడుస్తోందని, దీని పాలకమండలిలో సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తులు సభ్యులుగా ఉంటారని తెలిపారు. ఈ విశ్వవిద్యాలయంలో రాష్ట్ర విద్యార్థులకు ప్రయోజనం చేకూరేలా 20 శాతం సీట్లను స్థానికులకే కేటాయించేలా బిల్లులో నిబంధన పొందుపరిచామన్నారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం రిజర్వేషన్లు అమలవుతాయని ఆయన హామీ ఇచ్చారు. హైదరాబాద్‌కు ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్బి) రావడం వల్ల ఆ ప్రాంత రూపురేఖలే మారిపోయిన విషయాన్ని లోకేశ్ గుర్తుచేశారు. "అంతర్జాతీయ సంస్థలను రాష్ట్రానికి రప్పించి ప్రోత్సహించడం ద్వారా స్థానిక యువతకు ప్రపంచ స్థాయి అవకాశాలు లభిస్తాయి. ఐఎస్బి తరహాలోనే ఇండియా ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ లీగల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ కూడా అమరావతి అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుంది" అని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

### ప్రైవేటు విశ్వవిద్యాలయాలకు అడ్డంకులు దూరం

దీంతో పాటు, రాష్ట్రంలో ప్రైవేటు విశ్వవిద్యాలయాల ఏర్పాటుకు అడ్డంకిగా మారిన ఓ నిబంధనను తొలగిస్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ఏపీ ప్రైవేట్ విశ్వవిద్యాలయాల స్థాపన, సవరణ బిల్లు'కు కూడా సభ ఆమోదం తెలిపింది.

గత వైసీపీ ప్రభుత్వం, రాష్ట్రంలో ఏర్పాటు చేసే ప్రైవేటు విశ్వవిద్యాలయాలు తప్పనిసరిగా ప్రపంచంలోని టాప్–100 గ్లోబల్ వర్సిటీలతో కలిసి జాయింట్ సర్టిఫికేషన్ డిగ్రీని అందించాలనే నిబంధన విధించిందని లోకేశ్ పేర్కొన్నారు. అయితే, యూజీసీ నిబంధనల ప్రకారం ఒక కొత్త విశ్వవిద్యాలయం (గ్రీన్‌ఫీల్డ్ యూనివర్సిటీ) న్యాక్ గుర్తింపు పొందడానికే కనీసం ఆరేళ్లు పడుతుందని, ఈ అనాలోచిత నిబంధన వల్ల రాష్ట్రానికి రావాల్సిన అనేక ప్రైవేటు విశ్వవిద్యాలయాలు పక్క రాష్ట్రాలకు తరలిపోయాయని ఆయన విమర్శించారు. "ఇతర రాష్ట్రాలతో పోటీపడి ప్రపంచ స్థాయి విశ్వవిద్యాలయాలను ఏపీకి తీసుకురావాలన్న లక్ష్యంతో ఈ జాయింట్ సర్టిఫికేషన్ నిబంధనను తొలగిస్తున్నాం. దీనివల్ల రాష్ట్రంలో పరిశోధనలు పెరగడంతో పాటు, స్టార్టప్ ఎకోసిస్టమ్ అభివృద్ధి చెందుతుంది. పరిశ్రమలకు అవసరమైన ప్రత్యేక కోర్సులను ప్రవేశపెట్టేందుకు వీలవుతుంది" అని మంత్రి లోకేశ్ వివరించారు. ఈ మార్పుల ద్వారా రాష్ట్రంలో ఉన్నత విద్యలో ప్రవేశాల నిష్పత్తి (ఎన్‌రోల్‌మెంట్ రేషియో) ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా పెరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఇదే క్రమంలో, నవంబర్ 26న బాలల అసెంబ్లీ నిర్వహించాలన్న ప్రతిపాదనకు కూడా సభ ఆమోదం తెలిపింది.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో

# బీఆర్ఎస్‌కే గెలుపు అవకాశాలు

మంత్రులు హరీశ్‌రావు, మహమూద్ అలీ, సబితా ఇంద్రారెడ్డి, పద్మారావు గౌడ్ తదితరులతో సమావేశం నిర్వహించి ఎన్నికల వ్యూహంపై చర్చించారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్‌లో రాజకీయ సమీకరణాలు తమకు అనుకూలంగా ఉన్నాయని నివేదికలు సూచిస్తున్నాయని తెలిపారు.

స్థానిక స్థాయిలోని శ్రేణులు ప్రజల్లో అవగాహన పెంపొందించి ఓటర్లతో ప్రత్యక్ష సంబంధాలు పెంపొందించాలని ఆదేశించారు. కాంగ్రెస్ పాలనలో అమలుకాలేని హామీలను ప్రజల ముందుంచి, అభివృద్ధి కార్యక్రమాలను వివరించి నమ్మకం పొందాలని సూచించారు. ప్రజలు ఇప్పటికే కాంగ్రెస్‌పై విసుగుతో ఉన్నందున, ఇది పార్టీకి అవకాశం కలిగిస్తుందని ఆయన అన్నారు.

# చేగుంటలో కుండపోత వర్షం

మెదక్, : మెదక్ జిల్లా చేగుంటలో నిన్నటి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షం కారణంగా రహదారులు జలదిగ్బంధనంలో చిక్కుకున్నాయి. లోతట్టు ప్రాంతాలు నీట మునిగి, రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.

రాబోయే రోజుల్లోనూ భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

# నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం




ధర్పల్లి (ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలం లోని గోవిందపల్లి గ్రామం లో వానాకాలం సీజన్లో లో రైతులకి ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయ రుద్రూర్ పరిశోధన స్థానము ద్వారా ఇచ్చిన ఆర్ డి ఆర్ 1200 వరి పంట పొలాలను రుద్రూర్ శాస్త్రవేత్తలు రమేష్ , రాకేష్ సందర్శించడం జరిగినది. విత్తనం నాణ్యత ప్రమాణాలు పాటించేలా పురుగు, తెగులు నివారణ చర్యలు తీసుకోవాలని, పొలం లో బెరుకులు కోయాలని ,గట్ల పైన గడ్డిని లేకుండా చర్యలు తీసుకోవాలని రైతులకి సూచించడం జరిగినది. ఈ కార్య క్రమం లో మండల వ్యవసాయ అధికారి వెంకటేష్,ఏ ఈ ఓ మధుసూదన్,రైతులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతకు

# ప్రాధాన్యతనిస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం

**-చాకలి ఐలమ్మ సేవలకు సరైన గుర్తింపునిచ్చిన ప్రజా ప్రభుత్వం - కృతజ్ఞతలు**

**- చాకలి ఐలమ్మ ఉత్సవ కమిటీ పూర్వ కన్వీనర్ : మైలారం రాము**



వేములవాడ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా శుక్రవారం చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ప్రజా ప్రభుత్వం అధికారికంగా ఘనంగా నిర్వహించబడిన నేపథ్యంలో, చాకలి ఐలమ్మ ఉత్సవ కమిటీ తెలంగాణ రాష్ట్ర పూర్వ కన్వీనర్, కాంగ్రెస్ పార్టీ వేములవాడ పట్టణ నాయకులు మైలారం రాము మాట్లాడుతూ, చిట్యాల ఐలమ్మ వారసులు,ఆమె ముని మనుమరాలు చిట్యాల శ్వేత ఐలమ్మను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో మహిళా కమీషన్ సభ్యులుగా నియమించడం, హైదరాబాద్‌లోని కోటి మహిళా కళాశాలకు ఆమె పేరు ప్రతిపాదించి సార్ధకం చేయడం, యూజీసీ గుర్తింపునివ్వడం హర్షణీయమని అన్నారు. "చాకలి ఐలమ్మ సేవలకు, ఆమె వారసులకు,వారి కుటుంబానికి అందిన ఈ గుర్తింపు, తెలంగాణలో మహిళా శక్తిని ప్రతిబింబించే ఒక ముఖ్య ఘట్టం. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మహిళా సాధికారతకు ప్రధానమైన ప్రాధాన్యం ఇస్తోంది," అని అన్నారు. ఈ సందర్భంగా ఆయన సీఎం రేవంత్ రెడ్డి,విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కృషిని కొనియాడుతూ, చాకలి ఐలమ్మ వారసుల కృషి, సాంస్కృతిక సేవలకు సార్ధకత కల్పించడం హర్షణీయమని తెలిపారు.

# కబ్జాకు గురైన ప్రభుత్వ స్థలాన్ని

# కాపాడండి : మందాపురం నరేష్

**ఆర్డీఓకి వినతి పత్రం అందజేసిన సీపీఐ(ఎం) నాయకులు**

**ప్రభుత్వ భూములు కబ్జా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు**

**తీసుకుంటాం : ఆర్డీఓ వెంకటఉపేందర్ రెడ్డి**



మేడ్చల్ (ప్రశ్న న్యూస్) కొంతమంది వ్యక్తుల చేతిలో కబ్జాకు గురైన 2 ఎకరాల 29 గుంటల ప్రభుత్వ భూమిని కాపాడాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మందాపురం నరేష్ మేడ్చల్ – మల్కాజిగిరి ఆర్డీఓ వెంకటఉపేందర్ రెడ్డిని ఆయన కార్యాలయంలో కలిసి కోరారు. ఈ సందర్భంగా ఆయన మేడ్చల్ తహసీల్దార్ కార్యాలయం పరిధిలోని కిష్టాపూర్ గ్రామానికి వెళ్లే దారిలో ఉన్న సర్వే నెంబర్ 145లో గల 2 ఎకరాల 29 గుంటల ప్రభుత్వ స్థలాన్ని కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు కబ్జా చేసి ఆ స్థలాన్ని అమాయకులకు అమ్మి డబ్బులు దండుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. దీంతోపాటు 200 నుంచి 300 గజాల చొప్పున ఫ్లాట్లుగా విభజించి ఆ ఫ్లాట్లను అమ్మి సొమ్ము చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. గతంలో మేడ్చల్ తహసీల్దార్ గా పనిచేసిన శైలజ సర్వే చేయించి హద్దులు నిర్ణయించి ప్రభుత్వ స్థలం పేరుతో రెండు బోర్డులు ఏర్పాటు చేయగా ప్రస్తుతం ఒక బోర్డు మాత్రమే మిగిలిందని తెలిపారు. వెంటనే రెవెన్యూ అధికారులు స్పందించి సర్వే చేసి హద్దులు నిర్ణయించి ప్రభుత్వ స్థలం పేరుతో బోర్డు ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో కోరారు. మందాపురం నరేష్ ఇచ్చిన వినతిపత్రం స్వీకరించిన ఆర్డీఓ వెంకటఉపేందర్ రెడ్డి స్పందిస్తూ మేడ్చల్ తహసీల్దార్ భూపాల్ కి ఫోన్ చేసి సర్వేనెంబర్ 145లోని ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించి సర్వే చేయించి హద్దులు ఏర్పాటు చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. ప్రభుత్వ భూములు కబ్జా చేసిన వారు ఎంతటి వారైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆర్డీఓ పేర్కొన్నట్లు, ప్రభుత్వ స్థలాలను ఎవరైనా కబ్జా చేస్తే రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించినట్లుగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం)మండల నాయకులు కొమురయ్య, పూజ, రమేష్, నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం: ఎమ్మెల్యే

జనగామ, : వరంగల్ జిల్లాలో, తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. శుక్రవారం నాడు హనుమకొండ జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య, నగర మేయర్ గుండు సుధారాణి కూడా పాల్గొన్నారు.

# ఐలమ్మ చేసిన రైతు - కార్మికుల పోరాట స్ఫూర్తి నేటి తరాలకు ఆదర్శం

- యూత్ కాంగ్రెస్ నియోజకవర్గం అధ్యక్షులు : న్యాత నవీన్
- నవీన్ ఆధ్వర్యంలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



వేములవాడ (ప్రశ్న న్యూస్) వేములవాడ పట్టణంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేములవాడ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు న్యాత నవీన్ నాయకత్వంలో యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి,ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా న్యాత నవీన్ మాట్లాడుతూ, "చాకలి ఐలమ్మ రైతులు,కార్మికుల హక్కుల కోసం నిర్భయంగా పోరాడిన మహానీయురాలు. ఆమె పోరాట స్ఫూర్తి నేటి తరం యువతకు మార్గదర్శకంగా నిలుస్తుంది. దళిత- బహుజన మహిళా ఉద్యమాల్లో ఆమె సేవలను ఎల్లప్పుడూ గుర్తు చేసుకోవాలి" అని తెలిపారు. ఈ వేడుకలో పట్టణ యూత్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అమ్మవారికి ఐదవ రోజు కుంకుమ అర్చన



సిరికొండ ( ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలంలోని దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సిరికొండ మండలం హుస్సేన్ నగర్ గ్రామం లోని హనుమాన్ దేవాలయం వద్ద గల దేవి మండపంలో భక్తులు ఐదవ రోజులో భాగంగా మహాలక్ష్మి అమ్మవారిని కుంకుమార్చన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వాహకులు ప్రతి సంవత్సరం ఇదే విందంగా నిర్వహిస్తామని తెలియజేశారు.

## బేటీ జన్మోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిన సిడిపిఓ జ్యోతి,సూపర్వైజర్ సరిత



దర్పల్లి(ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల్ రామడుగు సెక్టార్ మైలారం గ్రామంలో భేటీ జన్మోత్స్వవ్ కార్యక్రమన్నీ ఘనంగా నిర్వహించిన డిచ్పల్లి సి డి పి ఓ జ్యోతి, సూపర్వజర్ సరిత మైలారం గ్రామంలో భేటీ జన్మోత్సవ్ కార్యక్రమమూలో బాగంగా మనస్వినీ కి కిట్టు ఇవ్వడం జరిగింది. అందులో చిన్న పిల్లలకు సంబంధించిన ఆడుకోడానికి గిలక, డైపర్, టవల్ గా చిన్న చిన్న వస్తువులు అందులో ఉన్నాయి. పుట్టిన ప్రతి ఆడపిల్లకు అందజేయడం జరుగుతుందని ఆమె అన్నారు. పుట్టిన ప్రతి ఆడపిల్ల ను ఎదగనిద్దాం, చదవనిద్దాం, బ్రతకనిద్దాం అనే నినాదంతో ఈ పోషణ్ అభియాన్ కార్యక్రమం సెప్టెంబరు 17 నుండి అక్టోబర్ 16 వరకు పోషణ మాసం కార్యక్రమాలు నిర్వహించబడతాయి అంతేకాకుండా చివరి రోజు పిల్లల తల్లిదండ్రులకు వంటల పోటీలు నిర్వహించి అందులో గెలుపొందిన వారికి బహుమతులు కూడా ఇవ్వడం జరుగుతుంది. ఇదంతా చేయడం ఆడపిల్ల పుట్టగానే ఆడపిల్ల అని బాధపడకుండా ఇలాంటి కార్యక్రమాలు చేసి ఆడపిల్లల్ని ఎదిగనిద్దాం అనే కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ జ్యోతి సూపర్వైజర్ సరిత, అంగన్వాడి టీచర్లు విజయ, గోదావరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కళాశాలలు పనిచేస్తాయి

- విద్యార్థుల తల్లిదండ్రులు సహకరించాలన్న ప్రిన్సిపాల్ టి శ్రీనాథ్



ధర్పల్లి(ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో గల జూనియర్ కళాశాల యందు శుక్రవారం ప్రిన్సిపాల్ టి శ్రీనాథ్ ఆధ్వర్యంలో పేరెంట్స్,టీచర్ మీటింగ్ నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఎఫ్ ఆర్ ఎస్ రిజిస్ట్రేషన్, అటెండెన్స్ గురించి పిల్లలను కాలేజీకి రెగ్యులర్ గా పంపి, ఇంటికి వెళ్లిన తర్వాత వాళ్లు చదివేటట్లు ప్రయత్నించాలని మా కళాశాల యందు నాణ్యమైన విద్యా బోధన కళాశాలకు హాజరు కాని విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులకు ఫోన్ చేయడము చదువులో వెనుకబడిన విద్యార్థిని విద్యార్థుల పై ప్రత్యేకమైనటువంటి శ్రద్ధ కనబరచడం విద్యార్థులను ఏ,బీ,సీ గ్రూపులుగా విభజించి పర్యవేక్షించడం ఫిజిక్స్ వాలా ద్వారా సైన్స్ విద్యార్థులకు ఖాన్ అకాడమీ ద్వారా ఆర్ట్స్ విద్యార్థులకు ఆన్లైన్ క్లాసులు నిర్వహిస్తున్నామని తెలపడం జరిగింది. తల్లిదండ్రులను ఉద్దేశించి మీరు మీ పిల్లల్ని కాలేజీకి సరిగా వస్తున్నారా? కాలేజీకి వెళ్లి వచ్చిన తర్వాత ఇంటి వద్ద చదువు మీద దృష్టి పెట్టేలాగా మీరు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు అధ్యాపకులు పాల్గొన్నారు.

# భక్తులు చేయకూడని పనులు

1. స్నానము చేయకుండా దేవతామూర్తిని తాకకూడదు
2. ఆశుచి గానుండు యు తాకరాదు( మల మూత్ర విసర్జన )
3. సాక్షాత్తు భోజనం చేసి పాదోదక ము ను పుచ్చుకొనరాదు
4. నైవేద్యం లేకుండా పూజించరాదు
5. ముట్టు తను( బహిష్టు అయిన స్త్రీచూసి) పూజించరాదు
6. గంటను నేలమీద ఉంచరాదు
7. దేవుడు ఉన్న స్థానము కంటే ఎత్తయిన ఆసనమును మీద కూర్చుని పూజ చేయరాదు
8. పుష్పములను నీటితో తడప రాదు
9. దేవుని ఎదుట గిరగిరా తిరిగి రాదు ఆత్మ ప్రదక్షణ యను నడిచే దేవుని చుట్టు చేయవలెను గాని ఎదుట చేయరాదు
10. దేవుని ఎదుట భోజనం చేయరాదు
11. భోజనం చేయక ఆకలితో నక నక లాడుచు పూజ చేయరాదు
12. పూజ చేయునపుడు కం బలం కప్పు కొనరాదు
13. దేవుని పూజ మందిరంలో ముందు కుడి కాలు పెట్టి వలెను ఎడమ కాలు పెట్టి వెళ్ళకూడదు
14. దేవుని దగ్గర ఉమ్మ వేయకూడదు
15. నైవేద్యము దైవ గురు ప్రసాద్ అని భావించ వలెను గాని కొబ్బరి పెసర పప్పు గారేలుఅని వర్ణించారు
16. దేవుని విగ్రహమును దేవుడని భావించే వల్ల నేగాని రాయి పటము అని భావించరాదు
17. భగవంతుని భజించు భక్తులకు సామాన్య మానవుల తో చూడరాదు
18. ఇతరుల కొరకు చేసిన పదార్థములు దేవుడికి నివేదించరాదు
19. ప్రసాదం లో తీసుకునే సమయంలో ఒంటిచేతితో తీసుకొనరాదు నేలపై పడి వేయరాదు



20. పూజ చేసినప్పుడు ఇతరులతో మాట్లాడరాదు తల గోక్కోరాదు.

# శక్తి పీఠాలు శక్తి ఆరాధనకు, తాంత్రిక సాధనలకు ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రాలు

### (శరన్నరాత్రులలో భాగంగా అష్టాదశ శక్తి పీఠాలపై ప్రత్యేకం)




శరన్నవరాత్రులలో భాగంగా తోమ్మిది రోజుల పాటు శక్తి స్వరూపిణి అవతారాల్లో అమ్మవారిని అలంకరించి భక్తి శ్రద్దలతో పూజించడం హిందూ సంప్రదాయంలో అనాధిగా వస్తున్న ఆచారం. ముఖ్యంగా శరన్నవరాత్రులలో భాగంగా ఆశ్వియుజ శుక్లపక్ష పాడ్యమి నుండి విజయ దశమి వరకు శక్తిపీఠాలలో అమ్మవారికి 11రూలాలలో అలంకరించి ప్రత్యేక పూజలతో విశేష పూజలు నిర్వహిస్తారు. అయితే శక్తిపీఠాలు అంటే ఏమిటి ఎలా ఏర్పడ్డాయనే విషయాన్ని పరిశీలిస్తే సతీదేవి (పార్వతిదేవి) శరీర భాగాలు పడిన18 పవిత్ర స్థలాలే శక్తి పీఠాలుగా ఏర్పడాయి. దక్ష యజ్ఞంలో అవమానం పొందిన సతీదేవి అగ్నిలో ప్రవేశించిన తరువాత, ఆమె శరీరాన్ని మహావిష్ణువు తన సుదర్శన చక్రంతో 18 భాగాలుగా ఖండించి వేయగా, అవి భూమిపై వివిధ ప్రాంతాలలో పడిపోయాయి. ఈ శరీర భాగాలు పడిన పవిత్ర స్థలాలే శక్తి పీఠాలుగా వెలిశాయి. పురాణ గ్రంథాల ప్రకారం పార్వతీ దేవిని ఆరాధించే ప్రముఖ స్థలాలను శక్తి పీఠాలు అంటారు. మన దేశంలో అష్టాదశ శక్తి పీఠాలు 18 ఉండగా అందులో ఒకటి పాక్ ఆక్రమిత కశ్మీర్ లో ఉండగా మరొకటి శ్రీలంకలో ఉంది. మిగతా 16 శక్తిపీఠాలు మన దేశంలోనే ఉన్నాయి.

### అష్టాదశ శక్తి పీఠాలు

హిందూ పురాణాల్లో అత్యంత పవిత్రమైన ప్రదేశాలుగా పరిగణించబడుతున్నాయి. సతీదేవి (పార్వతీదేవి) శరీర భాగాలు పడిన ప్రదేశాలే శక్తి పీఠాలుగా వెలిశాయని భక్తులు విశ్వసిస్తారు. ఈ 18 శక్తి పీఠాలు ఆయా ప్రాంతాలలో అమ్మవారి వివిధ రూపాలలో కొలువబడుతు భక్తులకు ప్రత్యేకమైన ఆధ్యాత్మిక అనుభవాలను అందిస్తున్నాయి. అయితే ఈ శక్తి పీఠాలు ఎన్ని అనే విషయంలో రకరకాల కథలు ఉన్నాయి. ఇవి 18, 51, 52, 108 అని రకరకాల లెక్కలు చెబుతుంటారు. అయితే ప్రధానంగా ముఖ్యమైన18 శక్తి పీఠాలను అష్టాదశ శక్తి పీఠాలు అంటారు. సతీ దేవి శరీరం 18 ముక్కలై 18 ప్రదేశాల్లో పడ్డాయని వాటినే అష్టాదశ శక్తి పీఠాలు అంటారని మన పురాణాలు చెబుతున్నాయి.

### అష్టాదశ శక్తి పీఠాల విశిష్టత

దక్షుడు నిర్వహించిన యాగంలో సతీదేవి తన భర్త శివుడిని అవమానించినందుకు గాను ఆత్మాహుతి చేసుకుంటుంది. సతీదేవి దేహాన్ని శివుడు మోసుకుని విశ్వమంతా సంచరిస్తున్నప్పుడు శ్రీమహావిష్ణువు తన సుదర్శన చక్రంతో సతీదేవి శరీరాన్ని ఖండాలుగా చేస్తాడు. అలా ఖండాలైన శరీర భాగాలు పడిన ప్రదేశాలే శక్తి పీఠాలుగా మారాయని, ఈ శక్తి పీఠాలను ఆది శంకరాచార్యులు దర్శించి అక్కడ శ్రీచక్ర ప్రతిష్ట చేశారని ప్రతీతి. ప్రతి శక్తి పీఠంలోను దాక్షాయణీ మాత భైరవుని (శివుని) తోడుగా దర్శనమిస్తుంది. ఈ పీఠాలు కేవలం దేవాలయాలు మాత్రమే కాదు. శక్తి ఆరాధనకు, తాంత్రిక సాధనలకు ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రాలు

### అష్టాదశ శక్తి పీఠాలు - ప్రాంతాలు, అమ్మవారి రూపాలు,

#### శాంకరి శ్రీలంక (త్రింకోమలి)

**పడిన భాగం: తొడ భాగం (కొన్ని చోట్ల హృదయ భాగం అని కూడా చెబుతారు)**
విశిష్టత: ఇది ఆదిశక్తిగా పూజింపబడిన మొదటి శక్తి పీఠంగా ప్రసిద్ధి. ప్రస్తుతం ఈ ఆలయం పోర్చుగీసు వారి దాడిలో నాశనమైందని చెబుతారు.

#### కామాక్షి కంచి (తమిళనాడు)

**పడిన భాగం: నాభి భాగం (కొన్ని చోట్ల కంటి భాగం అని కూడా చెబుతారు)**
విశిష్టత: కంచి కామాక్షి ఆలయం శక్తి పీఠాలలో అత్యంత ముఖ్యమైనది. ఇక్కడ అమ్మవారు లోకాలను రక్షించే శక్తి స్వరూపిణిగా కొలువు తీరింది.

#### శృంఖల ప్రద్యుమ్న నగరం (పశ్చిమ బెంగాల్)

**పడిన భాగం: ఉదరం (కడుపు భాగం)**
విశిష్టత: ఈ ప్రదేశంలో అమ్మవారు శృంఖలాదేవిగా పూజింపబడుతుంది. ప్రస్తుతం ఇక్కడ ఆలయం ఉన్నట్లు స్పష్టమైన ఆధారాలు లేవు.

#### చాముండేశ్వరి మైసూరు (కర్ణాటక)

**పడిన భాగం: కేశాలు (జుట్టు)**
విశిష్టత: మైసూరులోని చాముండేశ్వరి కొండపై వెలసిన ఈ ఆలయం మహిషాసుర మర్దినిగా ప్రసిద్ధి. ఇక్కడ అమ్మవారిని దర్శించుకుంటే శత్రువులపై విజయం లభిస్తుందని నమ్మకం.

#### జోగులాంబ ఆలంపూర్ (తెలంగాణ)

**పడిన భాగం: దంతాలు**
విశిష్టత: ఇది దక్షిణ భారతంలోని ముఖ్యమైన శక్తి పీఠాలలో ఒకటి. తుంగభద్ర నది ఒడ్డున ఉన్న ఈ ఆలయంలో జోగులాంబ దేవి భయంకరమైన రూపంలో ఉంటుంది. అయితే ఆ తల్లి భక్తులను కరుణిస్తుందని చెబుతారు.

#### భ్రమరాంబికా శ్రీశైలం (ఆంధ్రప్రదేశ్)

**పడిన భాగం: మెడ భాగం**
విశిష్టత: ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటిగా అష్టాదశ శక్తి పీఠాలలో ఒకటిగా శ్రీశైలం ప్రసిద్ధి చెందింది. ఇక్కడ శివుడు మల్లికార్జునుడిగా, అమ్మవారు భ్రమరాంబికా దేవిగా కొలువై ఉన్నారు. కీటకాలను నియంత్రించి, ప్రజలకు మేలు చేస్తుందని నమ్మకం.

#### మహాలక్ష్మి కొల్హాపూర్ (మహారాష్ట్ర)

**పడిన భాగం: నేత్రాలు (కళ్లు)**
విశిష్టత: ఈ ఆలయంలో మహాలక్ష్మి దేవి శ్రీపీఠంగా కొలువబడుతుంది. ఐశ్వర్యం, సంపదలను ప్రసాదిస్తుందని భక్తుల నమ్మకం.

#### రేణుకాదేవి (ఏకవీరికా) మహుర్ (మహారాష్ట్ర)

**పడిన భాగం: ఎడమ చేయి**
విశిష్టత: ఈ ఆలయం పరశురాముడి తల్లి రేణుకా దేవికి అంకితం చేయబడింది. ఇక్కడ అమ్మవారు మూలపీఠంగా కొలువై ఉంది.

#### మహాకాళి ఉజ్జయిని (మధ్యప్రదేశ్)

**పడిన భాగం: పై పెదవి**
విశిష్టత: ఇది పురాతన అవంతీ నగరం. ఇక్కడ మహాకాళి దేవి ఉజ్జయిని పీఠంగా పూజింపబడుతుంది.

#### పురుహూతికా పిఠాపురం (ఆంధ్రప్రదేశ్)

**పడిన భాగం: వీపు భాగం**
విశిష్టత: ఇక్కడ కుక్కుటేశ్వరస్వామి ఆలయంలో అమ్మవారు పురుహూతికా దేవిగా కొలువై ఉంది. పుషరిణీ పీఠంగా ఇది ప్రసిద్ధి.

#### రజాదేవి జాజ్పూర్ (ఒడిశా)

**పడిన భాగం: నాభి భాగం (పొట్టలోని కొంత భాగం)**
విశిష్టత: ఈ ఆలయం బిరజా దేవికి అంకితం చేయబడింది. ఇది ఒడ్యాన పీఠంగా ప్రసిద్ధి.

#### మాణిక్యాంబ ద్రాక్షారామం (ఆంధ్రప్రదేశ్)

**పడిన భాగం: ఎడమ చెంప**
విశిష్టత: పంచారామ క్షేత్రాలలో ఒకటైన ద్రాక్షారామంలో భీమేశ్వరస్వామి ఆలయంలో అమ్మవారు మాణిక్యాంబగా పూజింపబడుతుంది. ఇక్కడ అష్టాదశ శక్తి పీఠంగా మాణిక్యాంబ అమ్మవారికి ప్రత్యేక స్థానం ఉంది.

#### కామాఖ్య గౌహతి (అస్సాం)

**పడిన భాగం: యోని భాగం.**
విశిష్టత: ఈ ఆలయం తంత్ర సాధనలకు అత్యంత ముఖ్యమైన కేంద్రం. ప్రతి సంవత్సరం ఆషాఢ మాసంలో అంబవాచి ఉత్సవం జరుగుతుంది.

#### మాధవేశ్వరి ప్రయాగ (ఉత్తరప్రదేశ్)

**పడిన భాగం: వేళ్లు**
విశిష్టత: త్రివేణి సంగమం ఉన్న ప్రయాగలో మాధవేశ్వరి అమ్మవారు శక్తి పీఠంగా పూజింపబడుతుంది.

#### జ్వాలాము జ్వాలాముఖి (హిమాచల్ ప్రదేశ్)

**పడిన భాగం: నాలుక (కొన్ని చోట్ల శిరస్సు భాగం)**
విశిష్టత: ఇక్కడ అమ్మవారు జ్వాలాముఖిగా నిరంతరం జ్వలించే అగ్ని రూపంలో దర్శనమిస్తుంది. ఇక్కడ దీపాలు వెలిగించడానికి నూనె లేదా ఒత్తులు అవసరం లేదు. సహజసిద్ధంగా అగ్ని జ్వలిస్తుంది.

#### సర్వమంగళ గయ (బీహార్)

**పడిన భాగం: స్తనం (వక్షోజాలు)**
విశిష్టత: పితృదేవతలకు పిండప్రదానం చేయడానికి ప్రసిద్ధి చెందిన గయలో మంగళగౌరి ఆలయంలో అమ్మవారు సర్వమంగళగా పూజింపబడుతుంది.

#### విశాలాక్షి వారణాసి (ఉత్తరప్రదేశ్)

**పడిన భాగం: చెవిపోగులు (కొన్ని చోట్ల గొంతు భాగం)**
విశిష్టత: కాశీలోని విశ్వనాథ ఆలయానికి సమీపంలో ఉన్న విశాలాక్షి ఆలయం జీవన్మరణ చక్రంతో ముడిపడి ఉంది. మోక్ష ప్రాప్తికి ఈ క్షేత్ర దర్శనం చాలా ముఖ్యమని నమ్ముతారు.

#### శారదా పీఠం షార్దా, కశ్మీర్ (పాక్ ఆక్రమిత కశ్మీర్)

**పడిన భాగం: కుడి చేయి**
విశిష్టత: పూర్వకాలంలో విద్యా కేంద్రంగా ప్రసిద్ధి చెందిన ఈ పీఠం సరస్వతీ దేవికి అంకితం చేయబడింది. ప్రస్తుతం ఇది పాక్ ఆక్రమిత కశ్మీర్ లో ఉంది.



రవికుమార్ సంతోజు
బడంగ్ పేట్. రంగారెడ్డి (జిల్లా)

# బాలల సంరక్షణ కేంద్రాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

**- బాలల రక్షణ సంరక్షణ కోసం కృషి చేయాలి**

**- సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలి**

**- అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి**




హనుమకొండ (ప్రశ్న న్యూస్)హనుమకొండ జిల్లాలో ప్రభుత్వ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలల సంరక్షణ కేంద్రాలను (చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్) శుక్రవారం రోజున అదనపు కలెక్టర్ ఏ వెంకట్ రెడ్డి తనిఖీ చేశారు.అదనపు కలెక్టర్ తో జిల్లా ఇన్స్పెక్షన్ కమిటీ సభ్యులతో కలిసి రెవిన్యూ కాలనీలోని ఒయాసిస్ ఓపెన్ షెల్టర్ ఫర్ బాయ్స్, హన్మకొండలోని మల్లికాంబ మనోవికాస కేంద్రాలను తనిఖీ చేసారు.నిబంధనల మేరకు కనీస ప్రమాణాలు పాటించాలని, ముఖ్యంగా భవనాలకు సంబంధించిన సౌండ్నెస్, ఫిట్నెస్ సర్టిఫికెట్ లను సంబంధిత ఆధికారులు జారీ చేయుటకు ఇటీవలే సంబంధిత శాఖల అధికారులకు లేఖ రాశామని తెలిపారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, శానిటేషన్, వాటర్ ప్యూరిఫికేశన్ సంబంధిత విషయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా తనిఖీ చేసిన కేంద్రాలలో డార్మెటరీ, వాష్ రూమ్స్, డైనింగ్ హాల్, పరిసరాలను పరిశీలించారు, రికార్డులను, పిల్లలకు అందిస్తున్న ఆరోగ్య సేవల వివరాలు అడిగి తెలుసుకున్నారు.లైసెన్స్ కలిగి నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకొనే సంస్థలు తప్పకుండా కనీస ప్రమాణాలు పాటించాలని లేనిచో నిబంధనల మేరకు చర్యలుంటాయని అన్నారు.కార్యక్రమంలో బాల రక్షా భవన్ కో ఆర్డినేటర్ సిహెచ్ అవంతి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యుడు డాక్టర్ పరికి సుధాకర్, ఇన్చార్జి డిసిపిఓ ఎస్ ప్రవీణ్ కుమార్, ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎం మౌనిక శాయంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏఎన్ఎం క్రిష్ణ కళ, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల టౌన్ సీఐ కరుణాకర్ ను కలిసిన తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం జిల్లా ఇంచార్జీ సంజయ్ రెడ్డి



జగిత్యాల జిల్లా(ప్రశ్న న్యూస్) జగిత్యాల టౌన్ సీఐ కరుణాకర్ ను టౌన్ పోలీస్ స్టేషన్లో తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం జగిత్యాల జిల్లా ఇంచార్జీ ఆకుల సంజయ్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసినట్టు తెలిపారు. జగిత్యాల టౌన్ సీఐ కరుణాకర్ తో క్లినికల్? ఎస్టాబ్లిష్?మెంట్? యాక్ట్ 2010 గురించి చర్చించినట్టు తెలిపారు.

## అడిషనల్ కలెక్టర్ బి ఎస్ లతను కలిసిన తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం జిల్లా ఇంచార్జీ సంజయ్ రెడ్డి



జగిత్యాల జిల్లా(ప్రశ్న న్యూస్)జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ బి ఎస్ లతను కలెక్టరేట్ లో తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం జగిత్యాల జిల్లా ఇంచార్జీ ఆకుల సంజయ్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసినట్టు తెలిపారు. జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ బి ఎస్ లతతో క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ 2010 గురించి చర్చించినట్టు తెలిపారు.

# ఆధ్యాత్మిక కార్యక్రమాలు సామూహిక ఐక్యతను పెంపొందిస్తాయి

**- దేవి ఉత్సవ కమిటీ సభ్యులు**

**- దేవి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా దుర్గామాత "కుంకుమ పూజ"**

**- భక్తి - ఐక్యత - ఆధ్యాత్మికతో పండుగను తలపించిన గ్రామం**



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని బూరుగుపల్లి గ్రామంలో స్థానిక "దేవి ఉత్సవ కమిటీ" ఆధ్వర్యంలో శుక్రవారం దుర్గామాతకు ఘనమైన కుంకుమ పూజ కార్యక్రమం నిర్వహించబడింది. గ్రామంలోని మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో ఈ పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ, "ప్రతీ సంవత్సరం గ్రామస్తులతో కలిసి ఈ పూజను నిర్వహించడం,దుర్గామాత ఆశీర్వాదాలను ఆదుకుంటామని, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సామూహిక ఐక్యతను కూడా పెంపొందిస్తాయి" అని తెలిపారు. మహిళలు కూడా "మన కుటుంబాల ఆనందం, ఆరోగ్యం,సమృద్ధి కోసం ప్రతి పూజలో భాగంగా కుంకుమ తలపడి, అమ్మవారిని భక్తితో ఆరాధించడం ఎంతో శ్రేష్ఠమైన అనుభవం" అని వ్యక్తం చేశారు.కుంకుమ పూజలో భాగంగా ప్రత్యేకంగా దుర్గామాతకు పుష్పార్చన, అర్చన,దీపారాధన,మాలలు, కుంకుమలతో తలపడి,శ్లోకాల పఠనం,హెూమం వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. పూజ ముగిసిన తర్వాత గ్రామస్తులు పరస్పరం ఆశీర్వాదాలు పొందుతూ సాంత్వనకర వాతావరణంలో పండుగను ముగించారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు,మహిళలు అధికసంఖ్యలో పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో భక్తి,సామూహిక ఐక్యత, ఆధ్యాత్మిక కార్యక్రమాలతో బూరుగుపల్లి గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

# రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయం

**- జిల్లా ఉపవైద్యాధికారి డా.ఎన్ శ్రీనివాస్**

**-పేద మహిళలకు ఉపయోగకరం**

**-ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్ ఆఫీసర్ డా. గీతిక**




జగిత్యాల జిల్లా(ప్రశ్న న్యూస్) ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో "స్వస్థనారి స్వస్థత పరివార్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ రక్తదాన శిబిరాన్ని ఐఎంఏ జగిత్యాల శాఖ అధ్యక్షులు డా జి హేమంత్ ప్రారంభించారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జగిత్యాల శాఖ, ఒక సామాజిక బాధ్యతగా భావించి గత సంవత్సర కాలంగా ప్రతి నెల చివరి వారంలో రక్తదార శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుంది. ఇవాళటి రక్తదాన శిబిరంతో కలిపి మొత్తం 12 రక్తదాన శిబిరాలను నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా 328 యూనిట్లను ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్ కి మా యొక్క ఈ రక్తదాన శిబిరాల ద్వారా వారికి సమకూర్చడం జరిగింది.అటువంటి బ్లడ్ యూనిట్లు అన్నీ కూడా పేద ప్రజలకు ఉచితంగా ఇవ్వడం జరిగింది. గత సంవత్సర కాలంగా సహకరిస్తున్నటువంటి ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్ సిబ్బందికి, అదేవిధంగా రక్తదానం కోసం వస్తున్నటువంటి యువతి యువకులు అందరికి కూడా ఐఎంఏ జగిత్యాల శాఖ తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని ఐఎంఏ జగిత్యాల అధ్యక్షులు డా జి హేమంత్ అన్నారు.స్వస్థనారీ స్వస్థ పరివార అభియాన్ అనే కార్యక్రమాన్ని సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు దేశవ్యాప్తంగా అన్ని నగర గ్రామాలలో కూడా నిర్వహించడం జరుగుతుంది అని డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ నీలారపు శ్రీనివాస్ అన్నారు. రానున్న రోజుల్లో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో ఇటువంటి కార్యక్రమాలు అనేకము వారు చేస్తూ ఉండాలని వాటిలో డిపార్ట్మెంట్ ఆఫ్ హెల్త్ కూడా భాగస్వామ్యం అవుతుందని తెలియజేస్తున్నాను అని డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ నీలారపు శ్రీనివాస్ అన్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జగిత్యాల శాఖ వారు తీసుకుంటున్నటువంటి చొరవ కారణంగా ప్రతి నెల చివరి వారంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన కారణంగా బ్లడ్ బ్యాంకులో రక్త నిల్వలు అనేటివి కొరత లేకుండా గత సంవత్సర కాలంగా నడుస్తుంది అని ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్ ఆఫీసర్ డాక్టర్ గీతిక అన్నారు. ఇది ముఖ్యంగా పేద మహిళలకు ఎంతో ఉపయోగకరంగా ఉంది. బ్లడ్ బ్యాంక్ డిపార్ట్మెంట్ తరఫున ఐఎంఏ జగిత్యాల శాఖకు అభినందనలు తెలియజేస్తున్నాను అని ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్ ఆఫీసర్ డా గీతిక అన్నారు.

ఈ 12వ మెగా రక్తదాన శిబిరంలో జగిత్యాల, పరిసర గ్రామ ప్రజలకు చెందినటువంటి యువకులు 20 మంది రక్తదాతలు ముందుకు వచ్చి రక్తదానాన్ని చేయడం జరిగింది వారందరికీ కూడా ఐఎంఐ జగిత్యాల శాఖ తరఫున అభినందనలు తెలియజేస్తున్నాను అని ఐ ఎం ఏ ప్రధాన కార్యదర్శి డా. ఆకుతోట శ్రీనివాస రెడ్డి అన్నారు. ఈ రక్తదాన శిబిరంలో కోశాధికారి డా కోటగిరి సుధీర్ కుమార్, ఇతర ఐఎంఏ వైద్యులు, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆన్లైన్ క్రెడిట్ కార్డ్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల జిల్లా(ప్రశ్న న్యూస్) ఈ మధ్య కాలంలో ఆన్లైన్ క్రెడిట్ కార్డ్ మోసాలు విపరీతంగా పెరుగుతున్నాయని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు.గుర్తు తెలియని నంబర్ల నుండి వచ్చే ఫోన్ కాల్స్, సందేశాలు లేదా లింకులను నమ్మి ఎవ్వరూ తమ క్రెడిట్ కార్డ్ వివరాలు, ఓటీపీలు, పిన్ నంబర్లు చెప్పకూడదని సూచించారు. ఆర్బిఎల్, ఆక్సిస్, హదఫక్ తదితర ఆన్లైన్ క్రెడిట్ కార్డ్ మోసాలు ఎక్కువవుతున్న నేపథ్యంలో ప్రజలు మరింత జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

ప్రజలు జాగ్రత్తలు పాటించకపోతే పెద్ద మొత్తంలో ఆర్థిక నష్టం వాటిల్లే అవకాశం ఉందని,బ్యాంకులు ఎప్పుడూ ఫోన్ లేదా సందేశం ద్వారా వ్యక్తిగత వివరాలు అడగవు. అలాంటి కాల్స్ వస్తే వెంటనే కాల్ను డిస్కనెక్ట్ చేసి, 1930 హెల్ప్లైన్ నంబర్కి సమాచారం ఇవ్వాలని జిల్లా ఎస్పీ సూచించారు. అంతేకాకుండా, అధికారిక యాప్లు, వెబ్సైట్ల ద్వారానే బ్యాంకింగ్ లావాదేవీలు చేయాలి అని అనుమానాస్పద లింకులు, ఫేక్ యాప్లకు దూరంగా ఉండాలని సూచించారు.

### సైబర్ మోసగాళ్లు ఉపయోగిస్తున్న పద్ధతులు:

1. బ్యాంకు ఉద్యోగులమని చెప్పి ఫోన్ చేసి ఓ టీ పి, పిన్, సి వి వి అడగడం.
2. క్రెడిట్ కార్డ్ లిమిట్ పెంచుతామని, లోన్ మంజూరు చేస్తామని చెప్పి వ్యక్తిగత వివరాలు అడగడం.
3. ఎసెమ్మెస్ లేదా ఇమెయిల్ లో నకిలీ లింకులు పంపించి, వాటిలో క్లిక్ చేయగానే కార్డు వివరాలు దొంగిలించడం.
4. ఈ-కామర్స్ వెబ్సైట్లు, నకిలీ యాప్లు ద్వారా డబ్బులు బదిలీ చేయించడం.

### క్రెడిట్ కార్డు మోసాలను నివారించడానికి జాగ్రత్తలు:

**కార్డు వివరాలను గోప్యంగా ఉంచండి:**

బ్యాంక్ ఉద్యోగులమని చెప్పి ఎవరైనా ఫోన్ చేసినా, ఈ-మెయిల్ పంపినా మీ క్రెడిట్ కార్డు నంబరు, సీవీవీ, పిన్ లేదా ఓటీపీ వంటి వివరాలను ఎప్పుడూ చెప్పవద్దు.

**లింకులను క్లిక్ చేయవద్దు:**

ఎస్సెమ్మెస్, వాట్సాప్ లేదా ఈ-మెయిల్ ద్వారా వచ్చే అనుమానాస్పద లింకులను క్లిక్ చేయకండి.

**లావాదేవీల నోటిఫికేషన్లు:**

మీ కార్డుతో జరిగే ప్రతి లావాదేవీకి నోటిఫికేషన్లు వచ్చేలా చూసుకోండి. అనుమానాస్పద లావాదేవీ కనిపిస్తే వెంటనే బ్యాంకుకు తెలియజేయండి.



**అప్రమత్తంగా ఉండండి:**

ఆన్లైన్లో క్రెడిట్ కార్డుల కోసం అన్వేషించేటప్పుడు అప్రమత్తంగా ఉండాలి. నకిలీ వెబ్సైట్లు లేదా ఆఫర్ల పట్ల జాగ్రత్త వహించాలి.

**మోసానికి గురైతే ఏం చేయాలి:**

మోసపోయినట్లు తెలిసిన వెంటనే బ్యాంకుకు ఫోన్ చేసి మీ క్రెడిట్ కార్డును బ్లాక్ చేయించండి.1930 నంబర్ కి కాల్ చేయండి లేదా సైబర్ క్రైమ్ పోర్టల్ www.cybercrime.gov.in లో ఆన్లైన్లో ఫిర్యాదు చేయండి.

# బార్ అసోసియేషన్ సంక్షేమాభివృద్ధికి కృషి చేస్తా

**- బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షులు : గుడిసె సదానందం**

**- బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా గుడిసె సదానందం బాధ్యతలు స్వీకరణ**

**- ఎన్నికల్లో డ్రా ఫలితంగా షేర్ డ్ అధ్యక్షత**



వేములవాడ (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ కోర్టు బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షునిగా శాత్రాజ్పల్లి గ్రామానికి చెందిన సీనియర్ న్యాయవాది గుడిసె సదానందం శుక్రవారం బార్ అసోసియేషన్ హాల్లో బాధ్యతలు స్వీకరించారు. అసోసియేషన్ ఎన్నికల్లో డ్రా ఫలితంగా షేర్ డ్ అధ్యక్షపదవీ బాధ్యతలు నిర్వహిస్తున్న క్రమంలో భాగంగా ప్రస్తుత అధ్యక్షుడు గుండ రవి చేతుల మీదుగా సదానందం అధికారికంగా పదవి బాధ్యతలు స్వీకరించారు.గుడిసె సదానందం అక్టోబర్ 1 నుండి 2026 మార్చి 31 వరకు పదవిలో కొనసాగనున్నారు.ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ, "బార్ అసోసియేషన్ సంక్షేమాభివృద్ధికి కృషి చేస్తానని,న్యాయవాదుల సమస్యల పరిష్కార దిశగా పోరాడుతానని" తెలిపారు.

## పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని చిన్నారి రియాన్ష్ నీ ఆశీర్వదించిన సింగపురం ఇమ్మానియేల్ రాజ్



జనగామ (ప్రశ్నన్యూస్) స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం తాటికొండ గ్రామానికి చెందిన మారపక హరీష్ నవ్యల కుమారుడు రియాన్ష్ మొదటి సం. పుట్టిన రోజు వేడుకలో పాల్గొని చిన్నారి బాబుని ఆశీర్వదించిన స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇన్చార్జి లిసింగపురం ఇందిరాలి కుమారుడు యువ నాయకులు సింగపురం ఇమ్మానియేల్. ఈ వేడుకల్లో బీసీ సెల్ జిల్లా నాయకులు తాటికొండ సంపత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వడ్లూరి మౌనిక , జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు సింగపురం నాగయ్య , మండల ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షులు సింగపురం దయాకర్ ,సీనియర్ నాయకులు మారపాక శ్రీను,గుండె యాదగిరి,మారపాక శ్రీను(నంది), అనంతపురపు కుమార్, దామెర శ్రీను, బొల్లం నాగరాజు,చొక్కం శ్రీనివాస్, సింగపురం ప్రతిష్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి చిరునామా ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి

**- యువ నాయకులు వేలూరు కళ్యాణ్ రెడ్డి**

**-ఘనం ఎమ్మెల్యే కోటంరెడ్డి జన్మదిన వేడుకలు**

**-కోలాహలంగా యువ నాయకుడు కళ్యాణ్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ కేక్ కటింగ్**



నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం నెల్లూరులో తెలుగుదేశం పార్టీ యువ నాయకులు వేలూరు కళ్యాణ్ రెడ్డి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా కోలాహలంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. భారీ కేకును కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా యువ నాయకులు వేలూరు కళ్యాణ్ రెడ్డి మాట్లాడుతూ మంచి మనసున్న నాయకుడు, పార్టీలకు అతీతంగా నియోజకవర్గ ప్రజల అభిమానాన్ని చురుగొన్న నాయకుడు, పేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేశారని గుర్తుచేశారు. నెల్లూరు రూరల్ అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారని రూరల్ నియోజకవర్గం వర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కనీవిని ఎరుగున రీతిలో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కొని ఆడారు. అభివృద్ధికి చిరునామా ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అని కొని ఆడారు. షిరిడి సాయిబాబా , అల్లా, జీసస్ఆశ భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రమాశంకర్, ఈశ్వరయ్య, విశ్వనాథ్,ఈశ్వరరావు, వరుణ్ రెడ్డి, పుష్పరాజు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యర్థం నుండి ఉపయోగకరమైన వనరులు

## డాక్టర్ వినోద్ కుమార్ రాథోడ్‌కు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి గౌరవ డాక్టరేట్



ఓయూ (ప్రశ్న న్యూస్)హైదరాబాద్‌లోని ఉస్మానియా విశ్వవిద్యాలయం, సుస్థిర కాంక్రీటు సాంకేతిక రంగంలో చేసిన వినూత్న పరిశోధనకు గిరిజన సమాజానికి చెందిన విద్యావేత్త డాక్టర్ వినోద్ కుమార్ రాథోడ్‌కు సివిల్ – స్ట్రక్చరల్ ఇంజినీరింగ్‌లో డాక్టరేట్ పట్టా ప్రదానం చేసింది. ప్రొఫెసర్ డి. రూపేష్ కుమార్ మార్గదర్శకత్వంలో “హెచ్.డి.పీ.ఇ ప్లాస్టో – ఇసుక అగ్రిగేట్ కాంక్రీటు తయారీ దాని బలం, నిలకడ, సూక్ష్మ నిర్మాణంపై ప్రయోగాత్మక అధ్యయనం” అనే అంశంపై ఆయన తన పరిశోధనను విజయవంతంగా పూర్తిచేశారు. ఈ అధ్యయనం ద్వారా సహజ రాళ్ల స్థానంలో హెచ్.డి.పీ.ఇ ప్లాస్టో – ఇసుక అగ్రిగేట్ల వినియోగం సాధ్యమని, తద్వారా ప్లాస్టిక్ వ్యర్థాలను విలువైన నిర్మాణ పదార్థాలుగా మార్చవచ్చని నిరూపితమైందన్నారు. ఈ వినూత్న పరిశోధన రెండు ప్రధాన ప్రయోజనాలను కలిగిస్తుంది. ఒకవైపు ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల కలిగే పర్యావరణ సమస్యలను తగ్గిస్తుంది, మరోవైపు సహజ రాళ్ల వంటి వనరుల వినియోగాన్ని తగ్గించి వాటి సంరక్షణకు తోడ్పడుతుంది. ఈ ద్వంద్వ ప్రయోజనం కారణంగా ఈ పరిశోధన శాస్త్రీయంగానే కాక సామాజిక, పర్యావరణ పరంగానూ అత్యంత విలువైనదిగా నిలుస్తోంది. డాక్టర్ రాథోడ్ పరిశోధన ఫలితంగా 11 అంతర్జాతీయ, 5 జాతీయ పత్రికల్లో వ్యాసాలు ప్రచురించబడ్డాయి. అదనంగా 5 పేటెంట్లు ఆయన ఖాతాలో నమోదయ్యాయి. ఆయనకు అనేక ప్రతిష్ఠాత్మక పురస్కారాలు లభించాయి. వాటిలో ముంబై భారత సాంకేతిక సంస్థ – థీసిస్180 విజేత (2024, 2025), ఐ.ఎఫ్.ఇ.ఆర్.పి మలేషియా – మహత్తర ప్రబంధ ప్రదర్శన పురస్కారం (2025), ఎస్.ఈ.ఆర్.బి ఎల్.ఈ.ఓ సాంకేతికోత్సవం తమిళనాడు – మహత్తర ప్రబంధ పురస్కారం (2024), ఇన్ఎస్‌సి, బెంగళూరు – యువ పరిశోధక పురస్కారం (2024) ముఖ్యమైనవి. తన విజయంపై డాక్టర్ రాథోడ్ వ్యాఖ్యానిస్తూ నా పరిశోధన ద్వారా వ్యర్థ పదార్థాలను సమాజానికి విలువైన వనరులుగా మార్చడం సాధ్యమని నిరూపించాను. ప్లాస్టిక్ వ్యర్థాలు, సహజ వనరుల వినియోగ సమస్యలను తగ్గించడం ద్వారా నా పని సుస్థిర నిర్మాణ పద్ధతులకు తోడ్పడుతుందని, గ్రామీణ, గిరిజన విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తుందని ఆశిస్తున్నాను. డాక్టర్ రాథోడ్ విజయాన్ని విద్యావేత్తలు, నాయకులు అభినందిస్తూ, ఇది కేవలం వ్యక్తిగత గౌరవం మాత్రమే కాక సమాజానికి స్ఫూర్తిదాయకం, తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణం అని పేర్కొన్నారు. అంతేకాక పర్యావరణ హిత ఆవిష్కరణకు ఇది ఒక ఆదర్శంగా నిలుస్తుందని అభినందనలు తెలియజేశారు.

# చాకలి ఐలమ్మ పేరుతో మహిళా యూనివర్సిటీ ఎమ్మెల్యే

- వీరనారి చాకలి ఐలమ్మ జీవితం నేటి తరాలకు స్ఫూర్తి దాయకం ఎమ్మెల్యే శ్రీగణేష్
- పేదింటి ఆడబిడ్డలకు వరం కళ్యాణ లక్ష్మీ,షాదీ ముబారక్ పథకం ఎమ్మెల్యే





కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా సిఖ్ విలేజ్ దోభీఘాట్ లో రజక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పాల్గొని వీరనారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బానిస బతుకులకు,వెట్టిచాకిరికి, భూస్వాములు,జమిందారుల దోపిడీకి వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ పోరాడిన తీరును కొనియాడారు. తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ పోరాట పటిమ కలిగిన మహిళ అని,భూస్వాములు జమీందారుల ఇళ్లల్లో బలహీన వర్గాల మహిళలు వెట్టి చాకిరి చేసేవారని ఆవెట్టి చాకిరికి వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ పోరాడిన తీరు అప్పట్లో అందరికి ధైర్యం నూరి పోసింది. రైతులు తాము పండించిన పంటను జమీందారులు, భూస్వాములు,దళారులు మాటే శాసనం అంటూ చెప్పిన రేటుకే అమ్ముకోవాల్సి వచ్చేదని,దానితో రైతులు తీవ్ర నష్టాలకు గురయ్యేవారని,ఆ దోపిడీకి వ్యతిరేకంగా వీరనారి చాకలి ఐలమ్మ పోరాటం చేశారని,ఆమె పోరాటపటిమ నేటి తరాలకు స్ఫూర్తి దాయకమని ఎమ్మెల్యే ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాగే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే చాకలి ఐలమ్మ ప్రాధాన్యతను గుర్తుంచుకుని,భావి తరాలకు వారి ఖ్యాతిని తెలియజేయడం కోసం కోఠి లోని మహిళా యూనివర్సిటీకి “ చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీ”లి గా నామకరణం చేశారని,ఇది చాకలి ఐలమ్మ పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని తెలిపారు. ఈ జయంతి కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు సిఇవో మధుకర్ నాయక్
,కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్, రజకసంఘం నాయకులు సోమన్న,కృష్ణ,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే చేతులు మీదుగా చెక్కులు పంపిణీ....

సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలో మారేడ్ పల్లి మండలానికి చెందిన తొమ్మిది కుటుంబాల లబ్దిదారులకు మంజూరు అయిన కళ్యాణలక్ష్మి చెక్కులను కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ శుక్రవారం పికెట్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎంఆర్వో నైనావత్ రాజు నాయక్ అధికారులతో కలిసి లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని, పేద కుటుంబాలు ఆడపిల్లల పెళ్లిళ్లు చేసి అప్పుల పాలు కావద్దు అనే ఉద్దేశంతో ప్రభుత్వం కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ పథకం ద్వారా 1,00,116 /- రూపాయలను అందిస్తుందని, నిన్న శుక్రవారం 9 కుటుంబాలకు చెక్కుల పంపిణీ చేయడం ఆనందంగా ఉందని,ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని అధికారులతో నిరంతరం పర్యవేక్షించి చెక్కుల పంపిణీ ఆలస్యం కాకుండా చూస్తున్నారని, అధికారులు కూడా నిబద్ధతతో పనిచేస్తున్నారని ఈ సందర్భంగా తెలిపారు.

## బతుకమ్మ నిమజ్జనం ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో

# పరిశీలించిన పట్టణ భాజపా నేతలు



వేములవాడ (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ పట్టణంలో నేడు శనివారం జరగనున్న సద్దుల బతుకమ్మ నిమజ్జన కార్యక్రమాల ఏర్పాట్లను శుక్రవారం భారతీయ జనతా పార్టీ పట్టణ నాయకులు మూలవాగు వద్ద క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, “బతుకమ్మ తెలంగాణ ఆత్మను ప్రతిబింబించే పండుగ. నిమజ్జనం సమయంలో మహిళలు,బాలబాలికలు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా అధికారులు సక్రమమైన ఏర్పాట్లు చేయాలి. మూలవాగు వద్ద భద్రతా చర్యలు,లైటింగ్,శానిటేషన్ వంటి అంశాలను పక్కాగా చూడాలి” అని అన్నారు. అదేవిధంగా పార్టీ నాయకులు, ప్రజలు కూడా స్వచ్ఛత,శాంతి భద్రతలను కాపాడేందుకు సహకరించాలని కోరారు.

# కార్మికులు ఆరోగ్యంపై కూడా శ్రద్ధ తీసుకోవాలి

సఫాయి మిత్ర సురక్షిత్ లో భాగంగా పారిశుద్ధ్య సిబ్బందికి వైద్య పరీక్షలు
200 మంది కార్మికులకు వైద్య పరీక్షలు
పురపాలక కమిషనర్ సుమన్ రావు



రాజేంద్రనగర్( ప్రశ్న న్యూస్ )కార్మికులు ఆరోగ్యంపై కూడా దృష్టి సారించాలని పురపాలక కమిషనర్ సుమన్ రావు అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ పురపాలక పరిధిలో స్వచ్ఛత ఈ సేవ 2025 లో భాగంగా సఫాయి మిత్ర సురక్షిత్ కార్యక్రమంలో భాగంగా నగర దీపికలకు పారిశుద్ధ్య సిబ్బందికి ఆర్పి లకు ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా పురపాలక కమిషనర్ సుమన్ రావు మాట్లాడుతూ సఫాయి మిత్రసురక్షిత్ కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య సిబ్బందికి అదేవిధంగా ఆర్పీలకు నగర దీపికలకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. ఇలా వైద్య పరీక్షలు నిర్వహించుకోవడం వల్ల ఆరోగ్యం ఏ విధంగా ఉందో చూసుకోవాలన్నారు. ఉద్యోగులు తమ పనిలో నిమగ్నమై ఆరోగ్యం పై దృష్టి సారించడం లేదని దీనివల్ల సమస్యలు ఉత్పన్నమవుతాయని కాబట్టి ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పై దృష్టి సారించి వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది సిబ్బంది పాల్గొని వైద్య పరీక్షలు చేసుకోవడం జరిగిందని వారికి మందులు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దివ్య వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ భాజపా నేతల ఆహ్వానాన్ని స్వీకరించిన కేంద్రమంత్రి బండి సంజయ్

- వేములవాడ సద్దుల బతుకమ్మ వేడుకలకు హాజరుకానున్న బండి సంజయ్
-భాజపా పట్టణాధ్యక్షులు : రాపెల్లి శ్రీధర్



వేములవాడ (ప్రశ్న న్యూస్) వేములవాడ పట్టణంలో నేడు శనివారం జరగబోయే సద్దుల బతుకమ్మ వేడుకలకు హాజరు కావాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి,కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్‌ను బీజేపీ వేములవాడ పట్టణ నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి, ఆహ్వానించారు. వేములవాడ బీజేపీ పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో రేగుల రాజ్‌కుమార్,బచ్చు వంశీ,వాసం మల్లేశం యాదవ్, జవ్వాజి శేఖర్,రేగుల శ్రీకాంత్, కీసర యశ్వంత్ తదితర నేతలు బండి సంజయ్‌ను కలిసి వేడుకలకు హాజరుకావాలని కోరారు. ఈ సందర్భంగా రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతూ సద్దుల బతుకమ్మ వేడుకలు తెలంగాణ సాంప్రదాయానికి ప్రతీకగా, మహిళల ఆరాధన ఉత్సవంగా ప్రతి సంవత్సరం ఘనంగా జరుగుతాయని,ఈ ఏడాది వేడుకలను మరింత వైభవంగా, భక్తి శ్రద్ధలతో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని వెల్లడించారు. తమ ఆహ్వానాన్ని స్వీకరించిన కేంద్రమంత్రి బండి సంజయ్ వేడుకల్లో తప్పకుండా పాల్గొంటానని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. సద్దుల బతుకమ్మ సందర్భంగా వేములవాడ పట్టణంలో పెద్ద ఎత్తున భక్తులు, మహిళలు, ప్రజలు హాజరుకానున్నారని వారు తెలిపారు.

# అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన ఐలమ్మ నేటి తరానికి ప్రేరణ

- పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు : చంద్రగిరి శ్రీనివాస్
- పట్టణ కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో ఘనంగా “చాకలి ఐలమ్మ జయంతి” వేడుకలు



వేములవాడ (ప్రశ్న న్యూస్) వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం తెలంగాణ చౌక్‌లోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి,మార్కెట్ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వస్తాది కృష్ణ, సంఘ స్వామి యాదవ్, అబ్దుల్ రజాక్, మైలారం రాము,మర్రిపల్లి రాజు,కొక్కుల రాజు,రాజేశం, నరేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ “చాకలి ఐలమ్మ తెలంగాణ సాయుధ పోరాటంలో రైతు,కార్మికుల కోసం గొప్ప త్యాగం చేసిన మహనీయురాలు. అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె చేసిన పోరాటం నేటి తరానికి ప్రేరణ. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ఐలమ్మ ఆత్మను నిలబెట్టుకునే విధంగా పేదల, బలహీన వర్గాల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తుంది” అని పేర్కొన్నారు.

# ఘనంగా బతుకమ్మ వేడుకలు



తార్నాక(ప్రశ్న న్యూస్) ఓయూ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ కళాశాలలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థినిలు , మహిళా అధ్యాపకులు కలిసి తీరోక్క పువ్వులతో బతకమ్మని అందంగా ముస్తాబు చేశారు. కళాశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా బతుకమ్మను ఆడారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ మాట్లాడుతూ బతుకమ్మ అంటేనే తెలంగాణ, తెలంగాణ అంటేనే బతకమ్మ, ప్రపంచంలో మరెక్కడా లేనివిధంగా తెలంగాణలో బతుకమ్మను గౌరమ్మ లాగా పూజించేటటువంటి ఈ పండుగలో చిన్న పెద్ద తేడా లేకుండా అన్ని వయసుల మహిళలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు అని తెలిపారు.

విద్యార్థులు రకరకాల పూలను సేకరించి మహిళ అధ్యాపకుల సహాయంతో బతుకమ్మలను పేర్చి సంబరాలను నిర్వహించినందుకు కళాశాల ప్రిన్సిపల్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎచ్ఓడి సతీష్, అధ్యాపకులు మంజుల, విద్యాసాగర్, డాక్టర్ విజయేందర్, డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ శిరీష, డాక్టర్ సుశీల, డాక్టర్ శ్రీలత, డాక్టర్ శోభా, డాక్టర్ నాగలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వం 2025-27 నూతన మద్యం పాలసీ విడుదల

- వివరాలు ప్రకటించిన ఎక్సయిజ్ శాఖ



జనగామ(ప్రశ్న న్యూస్) తెలంగాణ ప్రభుత్వం 2025–2027 సంవత్సరానికి గాను నూతన మద్యం పాలసీని ప్రకటించడం జరిగినది. ఇందులో భాగంగా జనగామ జిల్లాలోని 50 మద్యం దుకాణాలకు గాను దరఖాస్తుల స్వీకరణకు శుక్రవారం రోజు నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగినది. ఇట్టి దుకాణాలలో 13 మద్యం దుకాణాలు గౌడ వర్గానికి, 5 మద్యం దుకాణాలు ఎస్సీ వర్గానికి, 1 మద్యం దుకాణం ఎస్టీ వర్గానికి రిజర్వేషన్ చేయబడినది. కాగా దరఖాస్తుల స్వీకరణ :26.09.2025 నుండి 18.10 2025 వరకు ఉంటుంది. మద్యం దుకాణాల డ్రా 23.10.2025 నాడు జరుగుతుంది. ఇట్టి మద్యం దుకాణాలకు సంబంధించిన దరఖాస్తులు జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి కార్యాలయం, జనగామ నందు రూ. 3,00,000/- డీడీ లేదా చలాన్ 5 ఎం, డీడీ 2 డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సయిజ్ ఆఫీసర్, జనగామ, సీపీఈ జనగామ, తెలంగాణ రాష్ట్రం, వారికి ఆధార్ కార్డు, పాస్ పోర్ట్ సైజు ఫోటోలు 3, జతచేసి సమర్పించవలెను. గౌడ, ఎస్సీ, ఎస్టీ దరఖాస్తుదారులు వారికి కేటాయించిన షాపులకు తెలంగాణ ప్రభుత్వం జారీ చేయబడిన కుల ధృవీకరణ పత్రం సమర్పించవలెను. దుకాణాలు ఎంపిక ప్రక్రియను 23.10.2025 నాడు ఉదయం 11 గంటలకు జిల్లా కలెక్టర్ లక్కీ డ్రా పద్ధతిన ఎంపిక చేయడం జరుగుతుంది. ఇట్టి డ్రా నందన్ గార్డెన్స్, హైదరాబాదు రోడ్డు, పెంబర్తి గ్రామం, జనగామ జిల్లా నందు జరుగుచున్నట్లు జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి అనిత ఒక ప్రకటనలో తెలియజేశారు.

# మన్మోహన్ సింగ్ ఆర్థిక, రాజకీయ,సామాజిక రంగాల్లో చేసిన సేవలు చిరస్మరణీయం

- కాంగ్రెస్ పట్టణాధ్యక్షులు : చంద్రగిరి శ్రీనివాస్
- వేములవాడలో ఘనంగా మన్మోహన్ సింగ్ జయంతి వేడుకలు



వేములవాడ (ప్రశ్న న్యూస్) వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ దివంగత ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఆయన దేశానికి చేసిన విశిష్ట సేవలను నేతలు స్మరించుకొని,ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, “మనం మన్మోహన్ సింగ్ ఆర్థిక,రాజకీయ,సామాజిక రంగాల్లో చేసిన సేవలు చిరస్మరణీయమని,ఆయన దేశానికి చేసిన విలువైన కృషి, నిబద్ధత ప్రతి యువతకు ప్రేరణ కావాలి” అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగర వెంకటస్వామి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వస్తాది కృష్ణ, నాయకులు ఖమ్మం గణేష్, పుల్కం రాజు, అబ్దుల్ రజాక్, అక్కనపల్లి నరేష్,కొక్కుల రాజు,సాయిని అంజయ్య,మరిపెల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆయుర్వేద దినోత్సవం

## జగిత్యాలలో శ్రీ ధన్వంతరి జయంతి ఉత్సవాలు ఘనం

జగిత్యాల (ప్రశ్న న్యూస్) భారతీయ సనాతన వైద్యవిధానమైన ఆయుర్వేదం నేడు ప్రపంచవ్యాప్తంగా విశేష గుర్తింపు పొందుతున్న తరుణంలో, ఆయుర్వేద పితామహులు శ్రీ భగవాన్ ధన్వంతరి జయంతిని పురస్కరించుకుని జగిత్యాలలోని చారిత్రక శ్రీ సూర్యనారాయణ ధన్వంతరి ఆలయంలో ప్రపంచ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా ప్రత్యేక ఉత్సవాలు ఘనంగా జరిగాయి. భారత ప్రభుత్వం ధన్వంతరి జయంతి రోజున (సెప్టెంబర్ 23) ప్రపంచ ఆయుర్వేద దినోత్సవంగా జరుపుకోవాలని నిర్ణయించడం, ఈ సందర్భంగా తెలంగాణలోని జగిత్యాలలో ధన్వంతరి ఆలయం ఉండటం రాష్ట్రానికే గర్వకారణమని ఈ వేడుకల్లో పాల్గొన్న ప్రముఖులు అభిప్రాయపడ్డారు. లక్ష్మణ స్వామి సారథ్యంలో వేడుకలు, సన్మానం హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ అనువంశిక ఆయుర్వేద వైద్యులు శ్రీ సింహాచలం లక్ష్మణ స్వామి సారథ్యంలో, దేశీయ మహా మూలిక వైద్య సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. లక్ష్మణ స్వామి, ఆలయ వ్యవస్థాపకులు శ్రీ వడ్లగడ్డ రాజన్న ని ఘనంగా సన్మానించారు. ఆయుర్వేద వైశిష్ట్యాన్ని, జీవన వికాసానికి అవసరమైన విధానాలను ఆలయ నిర్వాహకులకు ఆయన క్షుణ్ణంగా వివరించారు.

### ఆయుర్వేదం- ఆధునిక పోకడలు:

లక్ష్మణ స్వామి సందేశం

కరోనా మహమ్మారి తర్వాత ప్రపంచం మొత్తం ఆయుర్వేద జీవన విధానం, భారతీయ సంస్కృతిలో అంతర్లీనంగా ఉన్న రోగనిరోధక శక్తి ప్రాధాన్యతను గుర్తించిన నేపథ్యంలో, ఆయుర్వేద వైద్యానికి మరింత గుర్తింపు రావడం సముచితమని లక్ష్మణ స్వామి పేర్కొన్నారు.

అనువంశిక ఆయుర్వేద వైద్యుల గుర్తింపు, అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలను గురించి ఆయన శాస్త్రీయంగా వివరించిన ముఖ్యాంశాలు..

పరంపర వైద్యుల గుర్తింపు: సాంప్రదాయ అనువంశిక వైద్యులను ప్రభుత్వం తప్పకుండా గుర్తించి, వారికి తగిన గౌరవం అందించాలి. ఆయుర్వేద జీవన విజ్ఞానం భావితరాలకు అందడానికి వారి కృషి ఎంతో అవసరం.

### వనమూలికల పెంపకం..

ప్రతి గ్రామంలో, పట్టణంలో ఆయుర్వేద చికిత్సాలయాలు ఏర్పడాలి, వనమూలికల పెంపకానికి ప్రోత్సాహం అందించాలి.

ఔషధాల శాస్త్రీయ నిరూపణ: ఔషధాల శాస్త్రీయ నిరూపణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆయుష్ లైసెన్సు పొందే విధానాలపై వివరణ ఇచ్చారు.

ఆధునిక వైద్యంతో సమ్మిళితం: ఆయుర్వేద శాస్త్రాన్ని ఆధునిక శాస్త్రంతో మేళవించి మరింత అద్భుతంగా ముందుకు తీసుకెళ్లాల్సిన ఆవశ్యకతను తెలియజేశారు.

**ప్రభుత్వ ప్రోత్సాహం:** సహజసిద్ధమైన, సైడ్ ఎఫెక్టులు లేని ఆయుర్వేద వైద్య విధానానికి ప్రభుత్వం మరింత ప్రోత్సాహం అందించాలి.

**జగిత్యాల ధన్వంతరి ఆలయం:** భవిష్యత్తు ప్రణాళికలు

తెలంగాణకే తలమానికమైన ఈ ధన్వంతరి ఆలయాన్ని భవిష్యత్తులో మరింతగా అభివృద్ధి చేయడానికి, ప్రపంచానికి పరిచయం చేయడానికి అనేక రకాల ప్రణాళికలు సిద్ధం చేసుకున్నట్టు లక్ష్మణ స్వామి తెలిపారు.



### రాష్ట్రస్థాయి ఉత్సవాలు..

రానున్న నవంబర్ నెలలో ఇదే ఆలయంలో ధన్వంతరి జయంతి ఉత్సవాలను మరింత అద్భుతంగా, గొప్పగా రాష్ట్రస్థాయిలో నిర్వహించనున్నట్టు ఆలయ ట్రస్ట్ వ్యవస్థాపకులు వడ్లగడ్డ రాజన్న, ఇతర సభ్యులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎనగందుల రవితేజ, ఆచార్య హరీష్ దైవజ్ఞ, జిందం కమలాకర్, ఎనగందుల హనుమాన్లు, మామిడిపల్లి కాంతయ్య, పడాల చంద్రశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ..

పెద్దపల్లి, ): పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ ప్రదర్శించిన పోరాట స్ఫూర్తి మహిళా శక్తికి స్ఫూర్తిదాయకమని అన్నారు. శుక్రవారం పెద్దపల్లి సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా కలెక్టర్, అదనపు కలెక్టర్ వేణుతో కలిసి ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## అన్నదాన కార్యక్రమానికి ఎమ్మెల్యేకు ఆహ్వానం

జగిత్యాల, : జగిత్యాల రూరల్ మండలం హన్మాజీ పెట్ గ్రామంలోని పెద్దమ్మ తల్లి దేవాలయంలో ఈ నెల 28 ఆదివారం నాడు నిర్వహించే అన్నదాన కార్యక్రమానికి హాజరు కావాలని ముదిరాజ్ సంఘం సభ్యులు శుక్రవారం ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ను కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొడ్డు దామోదర్, సంఘ అధ్యక్షులు బక్కన్న, సభ్యులు నరేష్, రమేష్, సురేష్, పవన్, సంతోష్, పృథ్వి పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

వేములవాడ,: రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా జ్యోతి ప్రజ్వలన చేసి, ఐలమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఆమె సేవలను కొనియాడారు.

## విద్యారంగంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

వైరా, : రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంపై ప్రత్యేక దృష్టి సారించి, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తుందని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ అన్నారు. శుక్రవారం వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన తల్లిదండ్రుల సమావేశంలో పాల్గొని, ఆయన ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, విద్యా ప్రమాణాలను వివరించారు. విద్యార్థుల భవిష్యత్తుకు నాణ్యమైన విద్య అత్యవసరమని, అందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన తెలిపారు.

## బీసీల హక్కుల కోసం ఆమరణ నిరాహార దీక్ష

ఖమ్మం, : బీసీల హక్కుల కోసం జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నారాయణవరపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఖమ్మం కలెక్టరేట్ ఎదుట ధర్నా చౌక్ వద్ద ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు మద్దతు తెలిపాయి. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.

## ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కు ఎనిమిది రోజులు సెలవు

మధిర, : ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కు ఎనిమిది రోజులు సెలవులు ప్రకటించారు. ఉన్నత శ్రేణి కార్యదర్శి ప్రవీణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం, ఈ నెల 27, 28న వారాంతపు సెలవులు, 30న దుర్గాష్టమి, అక్టోబర్ 1న మహర్నవమి, 2, 3న విజయదశమి, గాంధీ జయంతి, 4, 5న వారాంతం సెలవులు ఉంటాయి. తిరిగి అక్టోబర్ 6వ తేదీ నుండి మార్కెట్ లో పంట క్రయవిక్రయాలు యధావిధిగా జరుగుతాయి. అయితే, ఈ నెల 29న మాత్రం మార్కెట్ తెరిచి ఉంటుందని తెలిపారు.

## గొల్లపూడిలో చాకలి ఐలమ్మ జయంతి ఘనంగా నిర్వహణ

పాలేరు,: వైరా మండలం గొల్లపూడి గ్రామంలో, శుక్రవారం రజక సేవా సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రజక సేవా సంఘ జిల్లా కార్యదర్శి ఈలపోలు వెంకటప్పయ్య ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి, ఆమె సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గొల్లపూడి సేవా సంఘం అధ్యక్షులు తిరుమల దాసుతో పాటు రామకృష్ణ, పుల్లారావు, వేణు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణగా దేవిగా విజయదుర్గా మాత భక్తులకు దర్శనం

దుబ్బాక, : సిద్ధిపేట జిల్లా కొండపాక మండలం మర్పడగ గ్రామంలోని శ్రీ విజయదుర్గా సమేత సంతాన మల్లికార్జున స్వామి క్షేత్రంలో శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. నాల్గవ రోజున విజయదుర్గా మాత అన్నపూర్ణ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చింది. క్షేత్ర నిర్వాహకులు చెప్పెల హరినాథశర్మ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు జరిగాయి. నవావరణ హవనం అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు.

## బతుకమ్మ ఆడిన ఎంపీ డీకే అరుణ, కలెక్టర్

మహబూబ్‌నగర్,: మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో రాత్రి మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో బాలుర జూనియర్ కాలేజీ మైదానంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి.

ఈ వేడుకలకు ముఖ్యఅతిథులుగా మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. కలెక్టర్ విజందిర బోయి, ఎమ్మెల్యే సతీమణి, ఇతర మహిళలతో కలిసి ఎంపీ డీకే అరుణ బతుకమ్మ ఆడారు. ఈ సంబరాల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మహబూబ్ నగర్ ఎస్పీ కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

జడ్చర్ల, : బతుకమ్మ పండుగ సంస్కృతి, సాంప్రదాయాలను పాటిస్తూ పోలీస్ శాఖ ప్రజలకు విస్తృత సేవలు అందిస్తోందని తెలిపారు. రాత్రి మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని పోలీస్ ప్రధాన కార్యాలయం కవాతు మైదానంలో ఎస్పీ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. బతుకమ్మ పాటల్లో ప్రేమ, స్నేహం, బంధుత్వం, ఆప్యాయతలు ఉంటాయని, తెలంగాణ అస్తిత్వం బతుకమ్మలోనే ఉందని, ఉత్సవాల్లో పాల్గొని ఆత్మీయతను పెంపొందించుకుంటూ, సాంస్కృతిక విలువలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆమె సూచించారు.

## ఐలమ్మ 130వ జయంతి

### విద్యార్థులకు స్ఫూర్తినిచ్చిన వీరనారి

వనపర్తి,: వనపర్తి ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతి గృహంలో శుక్రవారం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వీరనారి చిట్యాల ఐలమ్మ 130వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. సంక్షేమ అధికారి పసుల సత్యనారాయణ యాదవ్, సిబ్బంది, విద్యార్థులు ఐలమ్మ చిత్రపటానికి నివాళు లర్పించారు. ఐలమ్మ ఆదర్శాలను అనుసరించి ఉన్నత లక్ష్యాలు సాధించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఇటీవల నాగర్ కర్నూల్ జిల్లా ఎస్సీ హాస్టల్ విద్యార్థిని గ్రూప్-1లో ఎంపికై డీఎస్పీగా ఎంపిక కావడం గర్వకారణమని తెలిపారు.

## దెబ్బతిన్న పంటలను పరిశీలించిన నాయకులు

సత్తుపల్లి, : ఖమ్మం రూరల్ మండలం తనగంపాడు, కస్నాతండా గ్రామాలలో అకాల వర్షానికి దెబ్బతిన్న పంటలను రైతు సంఘం, సీపీఎం నాయకులు శుక్రవారం పరిశీలించారు. సీపీఎం డివిజన్ కార్యదర్శి బండి రమేష్ మాట్లాడుతూ అకాల వర్షం వల్ల దెబ్బతిన్న పంటలపై సర్వే నిర్వహించి, ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వర్షానికి పత్తి, మిర్చి పంటలు దిబ్బతిన్నడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు.

## అవుట్ సోర్సింగ్ సిబ్బంది సమ్మె

వరంగల్ ఈస్ట్, : వరంగల్ కాకతీయ మెడికల్ కళాశాల ఆసుపత్రిలో శుక్రవారం అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు సమ్మె చేపట్టారు. పారామెడికల్, నర్సింగ్ ఉద్యోగులు ఆరు నెలలుగా జీతాలు అందకపోవడంతో విధులు బహిష్కరించారు. జీతాలతో పాటు ఈఎస్ఐ, పీఎఫ్ ప్రయోజనాలు నిలిపివేయడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, పండగలు కూడా చేసుకోలేని పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే జీతాలు చెల్లించకపోతే నిరవధిక సమ్మె కొనసాగిస్తామని హెచ్చరించారు.

## చాకలి ఐలమ్మ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకం

నర్సంపేట, : నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ అగ్రభాగంలో నిలిచిన ధైర్యవంతురాలని అన్నారు. శుక్రవారం వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా నెక్కొండ మండల కేంద్రంలో ఆమె నూతన విగ్రహాన్ని ఆవిష్కరించి నివాళు లర్పించారు. ఐలమ్మ పోరాటం నేటి యువతకు గొప్ప స్ఫూర్తిదాయకమని, సామాన్య వర్గానికి చెందినప్పటికీ సామాజిక అసమానతలకు, భూ దోపిడీకి, జమీందారీ శాసనానికి వ్యతిరేకంగా పోరాడారని, ఆమె ధైర్యం, పట్టుదల ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు.

## శాయంపేటలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

భూపాలపల్లి, : తెలంగాణ ప్రజల హక్కుల కోసం, భూస్వాముల అక్రమాలకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ చేసిన పోరాటం బహుజన ఆత్మగౌరవానికి, మహిళా చైతన్యానికి మార్గం చూపాయని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శుక్రవారం భూపాలపల్లి జిల్లా శాయంపేటలో ఐలమ్మ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఆయన, రజక సంఘం నేతలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

## గోడ కూలి మహిళ మృతి

ములుగు, : భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం బెగులూరులో శుక్రవారం భారీ వర్షాల కారణంగా విషాదం చోటుచేసుకుంది. మూడు రోజులుగా కురుస్తున్న ఎడతెరిపిలేని వర్షాలకు మంద దుర్గయ్య ఇంటి గోడ కూలి, పక్షవాతంతో మంచం పట్టిన ఆయన భార్య లక్ష్మిపై పడడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది.

ఈ ఘటనలో భర్త దుర్గయ్యకు గాయాలయ్యాయి. నిరుపేద కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## గొర్లవేడులో దుర్గామాత మహాలక్ష్మి అవతారంలో దర్శనం

వర్ధన్నపేట, : భూపాలపల్లి మండలం గొర్లవేడు గ్రామంలో వైశ్య కమ్యూనిటీ హాల్లో జరుగుతున్న దుర్గామాత ఉత్సవాల్లో ఐదవ రోజు మహాలక్ష్మి అవతారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా కుంకుమ పూజలు, అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. పాడిపంటలు, సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని ఆర్యవైశ్య సంఘం వారు అమ్మవారిని వేడుకున్నారు.

## తిరుమల కొండపైకి టూ వీలర్స్‌కు నో ఎంట్రీ

**తిరుమల** తిరుమలో బ్రహోత్సవాల నేపథ్యంలో టై వీలర్ వాహనాలను మూడు రోజుల పాటు అనుమతించబోమని టీటీడీ బోర్డు వెల్లడించింది. తిరుమలలో 27 రాత్రి 9గం.నుంచి 29వ తేదీ ఉదయం 6గంటల వరకు టూ వీలర్స్ రాకపోకలకు అనుమతి లేదని వాహనాదారులకు సూచించింది. శ్రీవారి గరుడ సేవ కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు వెల్లడించింది.

## 14 రోజులుగా మూతపడి ఉన్న ఏడు పాయల వనదుర్గ భవాని ఆలయం

**మెదక్** ఏడుపాయల వనదుర్గ భవాని ఆలయం పద్నాలుగు రోజులుగా మూసివేసారు. ఆలయం ఎదుట వరద ఉధృతి క్రమంగా పెరుగుతోంది. వరద ఎఫెక్ట్ తో రాజగోపురంలోనే అమ్మవారి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. రాజగోపురంలో మహాలక్ష్మి దేవిగా అమ్మవారు దర్శనమిచ్చారు. ఆలయం ఎదుట ప్రమాదకర స్థాయిలో మంజీర ప్రవహిస్తోంది.

## బతుకమ్మ ఆడిన ఆదిలాబాద్ ఎస్పీ దంపతులు

**ఆదిలాబాద్** ఆదిలాబాద్ లోని ఓల్డ్ హౌసింగ్ బోర్డ్ రామాలయం ఆవరణలో ఆదర్శ దుర్గ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో గురువారం రాత్రి జరిగిన బతుకమ్మ సంబరాల్లో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ దంపతులు పాల్గొన్నారు. మహిళలు కోలాటం ద్వారా వారికి ఘన స్వాగతం పలికారు. ఎస్పీ దంపతులు బతుకమ్మకు పూజలు చేసి, వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. పండగలను ఘనంగా జరుపుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.

## చాకలి ఐలమ్మ ను ప్రతి ఒక్కరు ఆరదర్శంగా తీసుకోవాలి



ఆదిలాబాద్, : భూమి, భుక్తి, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన చాకలి ఐలమ్మను తెలంగాణ సమాజం ఆదర్శంగా తీసుకోవాలని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఐలమ్మ జయంతి సందర్భంగా ఆదిలాబాద్ లోని ఆమె విగ్రహానికి కాంగ్రెస్ నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఐలమ్మ ప్రజాస్వామిక పోరాట స్ఫూర్తి ఇమిడి ఉందని ఆయన పేర్కొన్నారు.

## శ్రీ మాహాలక్ష్మీ దేవిగా భక్తులకు దర్శనం

భోథ్,: దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఐదవరోజు శుక్రవారం శ్రీ మాహాలక్ష్మీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆదిలాబాద్ లో అమ్మవారికి రాజోపచార భక్తోపచార చతుషష్టి ప్రాతః కాల పూజలు నిర్వహించారు. సంపదలకు నిలయమైనటువంటి శ్రీ మహాలక్ష్మి అమ్మావారికి కొబ్బరీ పాయసం ప్రసాదంగా నివేదించడం జరిగింది. ప్రతిరోజు ఆలయంలో జరిగే విశేష పూజలకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి దేవిని తప్పక దర్శించాలని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలియజేశారు.

## సాకెర గ్రామంలో శరన్నవరాత్రి ఉత్సవాలకు భారీ పాదయాత్ర

నిర్మల్, : సోన్ మండలం సాకెర గ్రామంలో 12వ వార్షికోత్సవంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా, శుక్రవారం భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో జిల్లా కేంద్రంలోని శ్రీ నందిగుండం దుర్గామాత ఆలయం వరకు పాదయాత్ర నిర్వహించారు. ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని అమ్మవారిని వేడుకున్నారు.

## శ్రీ కదిలీ పాపేశ్వర ఆలయ కమిటీ చైర్మన్‌గా వెంకటరాం నియామకం

ముథోల్,: నిర్మల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కే శ్రీహరి రావును ప్రసిద్ధ శ్రీ కదిలీ పాపేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ వెంకటరాం మర్యాదపూర్వకంగా కలిసి శాలువలు, పూలమాలలతో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఆలయ అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని వెంకటరాం పేర్కొన్నారు. తనకు చైర్మన్‌గా అవకాశం కల్పించిన డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు ఆయనతో పాటు ఉన్నారు.

## నిర్మల్‌లో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

ఖానాపూర్,: నిర్మల్ రూరల్ మండలం న్యూ ముజ్గిలో 130వ చాకలి ఐలమ్మ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సాయిధ పోరాటంలో ఆమె పోరాట పటిమ మహొన్నతమైనదని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం చాకలి ఐలమ్మ జయంతిని అధికారికంగా నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎంబరీ గంగాధర్, చాకలి ఐలమ్మ సేవా సమితి పదాధికారులు, సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మైలారం గ్రామంలో శ్రీ దుర్గ యూత్ ఆధ్వర్యంలో కుంకుమ పూజ

మానకొండూరు, : గన్నేరువరం మండలం మైలారం గ్రామంలో శ్రీ దుర్గ యూత్ ఆధ్వర్యంలో శుక్రవారం అమ్మవారికి కుంకుమ పూజ ఘనంగా నిర్వహించారు. ఈ పూజలో మైలారం గ్రామానికి చెందిన మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి పూజలు చేసి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

దుర్గ యూత్ సభ్యులు మాట్లాడుతూ, కుంకుమ పూజ అనంతరం మధ్యాహ్నం 3:00 గంటలకు అమ్మవారి పళ్లకి సేవ ఉంటుందని, ప్రతి సంవత్సరం ఇదే విధంగా నిర్వహిస్తున్నామని, ఈ పళ్లకి సేవలో ఊరంతా కలిసి పెద్ద పండుగలా నిర్వహిస్తామని తెలిపారు. ఇది ఏడవ వార్షికోత్సవం అని వారు పేర్కొన్నారు.

## చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

కరీంనగర్: చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా, కరీంనగర్ కలెక్టరేట్ రోడ్డు వద్ద గల చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి పురుమల్ల శ్రీనివాస్ శుక్రవారం పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చాకలి ఐలమ్మ తెలంగాణలో స్త్రీ శక్తి, ధైర్యం, ఆత్మవిశ్వాసానికి ప్రతీక అని, ఆమె పోరాట స్ఫూర్తి ఈ తరం యువతకు మార్గదర్శకమని, బలహీన వర్గాల కోసం, సమాజ హక్కుల కోసం ఆమె చేసిన త్యాగాలు చిరస్మరణీయమని, మనమంతా ఆమె స్ఫూర్తిని అనుసరించాలని పేర్కొన్నారు.

## సహకార సంఘాలతో వ్యాపార వైవిద్యం సాధ్యం...

- నూతన ఒరవడితో సహకార సంఘాన్ని అభివృద్ధి చేస్తాం..
-మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో సహకార సంఘం మరింత అభివృద్ధి
-సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్



మంథని( ప్రశ్న న్యూస్) ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారానే వ్యాపార వైవిద్యం సాధ్యమవుతుందని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మంథని సహకార సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన 87వ సర్వ సభ్య సమావేశంలో సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ, సహకార సంఘాలు ఆకాశమే హద్దుగా ఏ వ్యాపారమైనా చేయవచ్చని అన్నారు. ఇందులో భాగంగానే ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు కోసం జిల్లా కలెక్టర్ గుంజపడుగు గ్రామా శివారులో 4 ఎకరాల ప్రభుత్వ స్థలం కేటాయించారని అన్నారు. రూ.3.50కోట్లతో ఏర్పాటు చేసే సోలార్ పవర్ ప్లాంట్ ద్వారా సంఘానికి సంవత్సరానికి సుమారు 50లక్షల ఆదాయం సమకూరుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సహకార సంఘాల పదవి కాలాన్ని రెండు మార్లు పెంచి తమపై ఎంతో బాద్యతను పెంచిందని అన్నారు. బి గ్రేడ్ లో కొనసాగుతున్న మంథని సహకార సంఘం 2024-2025 ఆర్థిక సంవత్సరంలో ఏ గ్రేడ్ లోకి వచ్చిందని అన్నారు. అలాగే గతం లో ఎప్పుడు కూడా సంఘ సభ్యులకు డివిడెండ్ ఇవ్వలేదని, సంఘ చరిత్రలోనే తమ పాలకవర్గం మొట్టమొదటి సారి డివిడెండ్ ప్రకటించి%శీ%దని అన్నారు. సహకార సంఘం పురోభివృద్ధికి తాము, తమ పాలకవర్గం అహర్నిశలు కృషి చేస్తున్నామని అన్నారు. కరోనా లాంటి విపృత్తు కాలం లో కూడా సహకార సంఘ ద్వారా రైతులకు ఏ ఇబ్బంది లేకుండా వరి ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు. సహకార సంఘం లో నూతన ఒరవడి సృష్టిస్తూ సంఘాన్ని మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు. సంఘం ద్వారా నాగారం శివారు లో రైస్ మిల్ ఏర్పాటుకు అన్ని అనుమతులు లభించాయని, రహదారి సమస్య పరిష్కారం కాగానే మిల్లు నిర్మాణ పనులు చేపడుతామని అన్నారు. సహకార సంఘం ద్వారా గత సీజన్ లో కంటే ఈ సారి ఎక్కువగానే యూరియా అంది%శీ%చడం జరిగిందని అన్నారు. ఇతర ప్రాంతాల్లో యూరియా కొరత ఉన్నప్పటికీ మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక కృషితో ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతూ కొరత లేకుండా తగు చర్యలు చేపట్టామని అన్నారు. ఈ సందర్భంగా సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్ సంఘ జమఖర్చులను చదివి వినిపించారు. ఈ సందర్భంగా సభ్యులు అడిగిన పలు ప్రశ్నలకు సంఘ చైర్మన్, కార్యదర్శి ఓపిగ్గా సమాధానాలు ఇచ్చారు. మొట్టమొదటి సారిగా సంఘానికి విచ్చేసిన ఏఎంసి చైర్మన్ కుడుదుల వెంకన్న, డైరెక్టర్ మేదరవేన ఓదెలు ను సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, పాలకవర్గ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో సంఘ ఉపాధ్యక్షులు బెల్లంకొండ ప్రకాష్ రెడ్డి, మాచిడి రాజుగౌడ్, ఆకుల రాజబాబు, పెద్దిరాజు ప్రభాకర్, రావికంటి సతీష్ కుమార్, సిరిముర్తి ఓదెలు, లెక్కల కిషన్ రెడ్డి, కొత్త శ్రీనివాస్. దాసరి లక్ష్మి-మొండయ్య. ఉడుత మాధవి-పర్వతాలు యాదవ్, దేవల్ల విజయ్ కుమార్, టీజీఈఆర్సి సలహాదారు' శశిభూషణ్ కాచే, నాయకులు మూల పురుషోత్తం రెడ్డి, భూడిద గణేష్, బెజ్జంకి డిగంబర్, రామడుగు మారుతీ, నామని సుగుణ, నాగుల రాజయ్య, ఎరుకల ప్రవీణ్, గొల్లపల్లి శ్రీనివాస్, సాదుల శ్రీకాంత్, బడికెల లింగయ్య, పెద్ద సంఖ్యలో సభ్యులు పాల్గొన్నారు.

## లలితా పంచమి సందర్భంగా ఉపాంగ లలితా వ్రతం



మంథని (ప్రశ్న న్యూస్) శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం మంచమి పట్టణంలోనే శ్రీ లలితాంబిక దేవాలయంలో అమ్మవారిని అందంగా అలంకరించారు. ఆశ్వయుజ శుద్ధ పంచమి శుక్రవారం 'ఉపాంగ లలితావ్రతం' భక్తులు ఘనంగా ఆచరించారు. ఈ రోజున అమ్మవారి ఆలయంలో భజనను చేస్తూ, జాగరణ చేశారు. ఈ వ్రతాన్ని చేయడంవల్ల అమ్మవారి కటాక్షం లభించి సకల శుభాలు కలుగుతాయి. 'త్రిపురత్రయం' లో రెండవ శక్తి స్వరూపిణి ఈ తల్లి. అందుకే శరన్నవరాత్రులలో వచ్చే పంచమిని లి'లలిత పంచమి'లి అని అంటారు. చెరకుగడ, విల్లు, పాశము, అంకుశము ధరించి, లక్ష్మీదేవి, సరస్వతీదేవి కుడి ఎడమలు సేవలు అందిస్తుండగా శ్రీ లలితా పరాభట్టారిక భక్తుల ఇక్కట్లు తొలగించి, అష్టైశ్వర్యాలను ప్రసాదిస్తుంది. కన్యలు మంచి భర్త కొరకు, ముత్తైదువులు దీర్ఘ సుమంగళి గా అఖండ సౌభాగ్యం కొరకు ఈ నవరాత్రులలో అయిదవ రోజు 'ఉపాంగ లలితా వ్రతం' ఆచరిస్తారు. అమ్మవారిని శ్రీ లలితా దేవి అలంకారం లో సహస్రనామ, అష్టోత్తర నామాలతో కుంకుమ పూజలు చేసి , ముత్తైదువలకు తాంబూలాలు ఇచ్చుకుంటారు. ముత్తైదువులను పిలిచి , సువాసినీ పూజలు చేస్తారు. కైలాస గౌరీ నోము కాని గ్రామ కుంకుమ నోముకాని నోచుకున్న వారు చాలా మంది ఈ రోజు ఉద్యాపన చేసుకుంటారు. కొంతమంది తమ గృహాల్లోనే సామూహిక లక్ష కుంకుమార్చనలు ఏర్పాటు చేసుకుంటారు. బొమ్మల కొలువులు పెట్టుకున్న వారు పేరంటాలు చేసుకుంటారు. శ్రీ లలితా దేవి తనని కొలిచిన భక్తుల దారిద్ర దుఃఖాలు నశింపచేస్తుంది. కుంకుమ పూజలు సలిపేవారికి మాంగళ్య సౌభాగ్యాన్ని ప్రసాదిస్తుంది. పంచమి నాడు శ్రీ లలితాదేవి దేదీప్యమైన మూర్తిని మనస్సులో ప్రతిష్ఠించుకుని, 'ఓం ఐం హ్రీం శ్రీం శ్రీ మాత్రేనమః' అని వీలైనన్ని సార్లు జపించుకుంటే అమ్మ మాతృమూర్తి యై చల్లగా చూస్తుంది. ఈ రోజున తెలుపు వర్ణం వస్త్రంతో అమ్మవారిని అలంకరిస్తారు. అలాగే పులిహోర, పెసర బూరెలు నైవేద్యంగా సమర్పిస్తారు.

## మహావీర్ బ్యాంక్‌కు జాతీయ స్థాయిలో రెండు ప్రతిష్టాత్మక అవార్డులు




కాప్రా(ప్రశ్న న్యూస్) నగరానికి చెందిన మహావీర్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, జాతీయ స్థాయిలో మరోసారి తన సత్తా చాటింది. దేశవ్యాప్తంగా 1,500కు పైగా బ్యాంకులతో పోటీపడి, 19వ ఫెడరేషన్ ఆఫ్ కోఆపరేటివ్ బ్యాంక్స్ అవార్డ్స్ 2025లో రెండు ప్రతిష్టాత్మక పురస్కారాలను కైవసం చేసుకుంది. 'ఉత్తమ కలెక్షన్స్ ట్రాన్స్‌ఫర్మేషన్', 'ఉత్తమ ఆడిట్ ట్రాన్స్‌ఫర్మేషన్' విభాగాల్లో మహావీర్ బ్యాంక్ విజేతగా నిలిచింది. సమర్థవంతమైన రికవరీ విధానాలు, పారదర్శకమైన పాలన, పటిష్టమైన ఆర్థిక క్రమశిక్షణకు ఈ అవార్డులు నిదర్శనమని బ్యాంకు యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ ఘనతపై బ్యాంకు ఛైర్మన్ అశోక్ కొఠారి, సీనియర్ వైస్ ఛైర్మన్ హరినారాయణ్ వ్యాస్, ఎండీ సీఈఓ విజయ్ కుమార్ చౌదరి, వైస్ ఛైర్మన్ మహావీర్ కొఠారి హర్షం వ్యక్తం చేశారు. తమ సిబ్బంది అంకితభావం, కస్టమర్ల విశ్వాసమే విజయానికి కారణమని పేర్కొన్నారు. ఈ అవార్డులతో హైదరాబాద్‌లోనే కాక, దేశ సహకార బ్యాంకింగ్ రంగంలో మహావీర్ బ్యాంక్ తన స్థానాన్ని మరింత సుస్థిరం చేసుకుంది.

## అంగన్వాడి టీచర్లు ముందస్తు అరెస్టు




మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) కౌడిపల్లి మండలంలోని అరెస్ట్ చేసిన అంగన్వాడీలను వెంటనే విడుదల చేయాలని, అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని నిర్వహిస్తున్న ఛలో సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమం నిర్వహిస్తున్న అంగన్వాడీలను ప్రభుత్వం ఈరోజు ఉదయం నుండే గ్రామాలలో ఎక్కడికక్కడ అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధిస్తున్నారని అంగన్వాడి టీచర్లు పేర్కొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అంగన్వాడి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రేపు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు చలో అంగన్వాడి సెక్రటేరియట్ కార్యక్రమానికి వెళ్లకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ముందస్తుగా ఎక్కడికక్కడ అంగన్వాడి కార్యకర్తలను ఉదయం నుండి గ్రామాలలోఅరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో నిర్వహించడం అంగన్వాడి మెదక్ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు . తాము ప్రతిపక్షంలో ఉంటే చేయొచ్చు , అధికారపక్షంలో ఉంటే నిర్బంధించడం లాంటి చర్యలు ప్రవర్తించడం సరైన పద్ధతి కాదన్నారు. నూతన విద్యా విధానంలో భాగంగా ప్రీ ప్రైమరీ, పి.ఎం.శ్రీ విద్యా విధానాన్ని అంగన్వాడీలకే అప్పజెప్పాలని లేదా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఫోటో ప్రాక్చర్ విధానాన్ని వెంటనే రద్దు చేయలన్నారు. ఈ విధానంతో సంబంధం లేకుండా అర్హులైన అందరికి పౌష్టికాహారం అందించాలన్నారు. ఇంగ్లీష్ విద్యకు తాము వ్యతిరేకం కాదన్నారు. పని భారం పెరుగుతుందే తప్ప, కనీస వేతనాలు 26 వేలు పెంచడం లేదన్నారు. ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయడం లేదన్నారు. గత సందర్భంగా ఇచ్చిన హామీలన్నీ వెంటనే అమలు చేయాలన్నారు. అరెస్ట్ చేసిన అంగన్వాడీ కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలన్నారు. ధర్నాలు చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించాలన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అంగన్వాడిల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు మహేశ్వరి, నిర్మల, సుమిత్ర, రజియా, విజయలక్ష్మి, రాణి, భద్రావతి, కమలమ్మ, కౌసల్య, రాజేశ్వరితోపాటు అంగన్వాడీ కార్యకర్తలను అరెస్ట్ చేశారు.

## రాంపూర్ గ్రామానికి ఆదర్శంగా నిలుస్తున్న కాంగ్రెస్ నాయకుడు నెల్లి రాజు



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) కొల్చారం మండలం రాంపూర్ గ్రామంలో తన సొంత డబ్బులతో మహిళలు బతుకమ్మ ఆడుకునేందుకు స్థలాల్లో చదును చేపిస్తున్న నెల్లి రాజు అలాగే గ్రామాల్లో పండుగ సందర్భంగా పలు అభివృద్ధి పనులు చేస్తు మరియు రాంపూర్ గ్రామానికి ఆదర్శంగా నిలుస్తూ గ్రామంలో ఏ సమస్య ఉన్నా గానీ తన సమస్యగా భావిస్తూ ఎప్పటికప్పుడు ప్రజల మధ్యలో ఉంటూ వారి సమస్యలను తీరుస్తూ గ్రామానికి, యువతకు ఆదర్శంగా నిలుస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు నెల్లి రాజు వీరు చేసే పనులను చూసి గ్రామస్తులు అతి చిన్న వయసులో రాంపూర్ గ్రామానికి సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నామని రాంపూర్ గ్రామస్తులు నెల్లి రాజును కొనియాడారు తదుపరి నెల్లి రాజును శాలువతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రజక అభివృద్ధి సేవ సంఘం కమ్యూనిటీ హాల్ ప్రారంభం:జెఎంఆర్




కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఉన్న మూడో వార్డులో దొభీ గట్ లో చిన్న తొకట్ట "రజక అభివృద్ధి సేవ సంఘం"సామాజిక భవనాన్ని ప్రారంభించిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు,బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల పహేశ్వర్ రెడ్డి.అనంతరం కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ బోర్డు మాజీ సభ్యులు సంఘం ప్రతినిధులకు కేక్ కట్ చేసి తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు.అలాగే చాకలి ఐలమ్మ 130 వ జయంతి సందర్భంగా చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.తర్వాత రజక సంఘం నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు.గత కొన్నేళ్లుగా ఎదురుచూస్తున్న సామాజిక భవనం నిన్నటి నుంచి అందుబాటులోకి రావడం చాలా ఆనందంగా ఉందన్నారు.అలాగే కుల పెద్దలు అంతర్గతంగా ఏమైనా ఇబ్బందులు తలెత్తుతే ఈ భవనంలో చర్చించుకొవచ్చు, చిన్న పాటి సమస్యలు,సభలు సమావేశాలు కూడా ఏర్పాటు చేసుకునేలా ఈ కమ్యూనిటీ హాల్ తీర్చిదిద్దారని బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల పహేశ్వర్ రెడ్డి అభిప్రాయపడ్డారు.మరో విషయం ఏమిటంటే కుల వృత్తులకు పెద్ద పీఠం వేసింది కేవలం బిఆర్ఎస్ ప్రభుత్వంలో పెద్దలు మాజీ సిఎం కల్వకుంట్ల చంద్రశేఖర రావు.తెలంగాణ రాష్ట్రంలో అంతరించిపోతున్న కుల వృత్తులకు జీవం పోసిన మహానుభావులు బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపకులు, తెలంగాణ జాతి పిత మాజీ సిఎం కేసిఆర్ అని పొగడ్తలతో ముంచెత్తారు జెఎంఆర్.గూలాబీ హయాంలోనే రజకఅభివృద్ధి సేవ సంఘం సామాజిక భవనానికి బీజం పడిందన్నారు.నిన్న చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ప్రారంభం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని,సంఘం ప్రతినిధులందరికి మరోసారి శుభాకాంక్షలు తెలియజేశారు బోర్డు మాజీ సభ్యులు అనిత ప్రభాకర్,పాండు యాదవ్, శ్యాం కుమార్,నళిని కిరణ్,బోయిన్ పల్లి మార్కెట్ కమిటీ మాజీ సభ్యులు మీన తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సహకారంతో నిరుద్యోగ యువకుడికి ఉపాధి

- ఎస్సీ సబ్ ప్లాన్ పథకంలో భాగంగా ఉపాధి కల్పన
- సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధి సాధించాలి
- కాంగ్రెస్ పార్టీ మండల యువ నేత : కొలుపుల ప్రవీణ్



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని బూరుగుపల్లి గ్రామానికి చెందిన కోరెపు రాజు అనే నిరుద్యోగ యువకుడికి ఉపాధి కల్పన దిశగా ఎస్సీ సబ్ ప్లాన్ పథకంలో భాగంగా చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం ప్రత్యేక చొరవతో 50 శాతం సబ్సిడీ తో అశోక్ లేలాండ్ ట్రాలీ వాహనాన్ని యువకుడికి అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల యువ నాయకులు కొలుపుల ప్రవీణ్ మాట్లాడుతూ నియోజకవర్గం సంక్షేమాభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం యువత ఉపాధి-ఆర్థికాభివృద్ధి దిశగా ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తున్నారని, ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధిని సాధించాలని ఆకాంక్షించారు. ఈ నేపథ్యంలో నిరుద్యోగ యువతకు ప్రజా ప్రభుత్వం ఇలాంటి ఉపాధి అవకాశాలు కల్పించడం పట్ల పలువురు గ్రామ ప్రజలు, రాజు కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.సదరు యువకుని ఉపాధి కల్పన సాధనలో కృషి చేసిన నాయకుడు కొలుపుల ప్రవీణ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు అతికం చంద్రయ్య గౌడ్, కుంభాకర్ నాగార్జున్,పెరుక సుధాకర్, గ్రామస్తులు కముటం మల్లయ్య, పెంచాల మహేష్, గడ్డం శ్రీనివాస్, కల్లెపల్లి రాములు ,తదితరులు పాల్గొన్నారు.

## చిట్యాల ఐలమ్మ సేవలు చిరస్మరణీయం

- కురుమ సంక్షేమ సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లాధ్యక్షులు
- ఏనుగుల కనుకయ్య



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,బోయినిపల్లి మండలంలోని అనంతపల్లి గ్రామంలో శుక్రవారం చిట్యాల ఐలమ్మ (చాకలి ఐలమ్మ ) జయంతి వేడుకలను పురస్కరించుకొని రజక సంఘం అధ్యక్షులు అల్వాల ధర్మయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షులు,కురుమ సంక్షేమ సంఘం జిల్లాధ్యక్షులు ఏనుగుల కనుకయ్య,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, బీసీ సంఘం జిల్లా నేత సంబ లక్ష్మీరాజం హాజరయ్యారు.ఈ సందర్భంగా చిట్యాల ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఏనుగుల కనుకయ్య మాట్లాడుతూ తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరనారి చిట్యాల ఐలమ్మ సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.రజక సంఘం నాయకులు అల్వాల చెల్లయ్య, రాజయ్య,రాములు,నేరేళ్ల మునీందర్,శంకరయ్య, భూమయ్య లతో పాటుగా పురుషోత్తం రెడ్డి,జంగ సత్తయ్య,చంద్రగిరి ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

## పోస్టుమార్టం నివేదిక రూపొందించడం పై అవగాహన శిక్షణ

ఫోరెన్సిక్ వైద్య విద్యార్థిని డాక్టర్ గోధుమల మౌనిక గంగపుత్ర




నల్గొండ (ప్రశ్న న్యూస్) నల్గొండ జిల్లా పోలీస్ శాఖ లోని పోలీస్ అధికారులకు పోస్టుమార్టం నివేదిక రూపొందించడం పై అవగాహన శిక్షణ కార్యక్రమము నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాల ఫోరెన్సిక్ విభాగాధిపతి ఆచార్య డాక్టర్ నాగరాజు వైద్య విద్యా పి జి విద్యార్థిని డాక్టర్ గోధుమల మౌనిక గంగపుత్ర స్వీయ పర్యవేక్షణలో శిక్షణ కార్యక్రమము విజయవంతముగా ముగిసిన సందర్భంగా నల్గొండ జిల్లా ఎస్ పి పోలీస్ ఉన్నతాధికారులు నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాల ఫోరెన్సిక్ విభాగాధిపతి ఆచార్య డాక్టర్ నాగరాజు వైద్య విద్యా పి జి విద్యార్థిని డాక్టర్ గోధుమల మౌనిక గంగపుత్రను శాలువాతో ఘనంగా సత్కరించిన సందర్భంగా తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట కార్యదర్శి వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర ఆచార్య డాక్టర్ నాగరాజు డాక్టర్ గోధుమల మౌనిక గంగపుత్రలకు అభినందలు తెలుపుతూ వైద్య విద్యలో తమ సేవలు సేవలు అందిస్తూ మరింత ఉన్నత స్థానానికి ఎదగాల ఆకాంక్షించారు

## మర్డర్ కేసులో జీవిత ఖైదు మరియు 5000 జరిమానా

జిల్లా ఎస్పీ. శ్రీనివాస రావు



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) మెదక్ జిల్లా శంకరంపేట్-ర్ మండలం సంఘయిపల్లి గ్రామానికి చెందిన చేవ్వా ప్రవీణ్ (25 ఏళ్ళు) పాత కక్షలతో గ్రామానికి చెందిన లక్ష్మీనారాయణ పై పొలంలో దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు. ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించాడని ఎస్పీ తెలిపారు.ఈ ఘటనపై సుభాష్ గౌడ్ కేసు నమోదు చేసి, అప్పటి ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ రామాయంపేట్ సీఐ శ్రీధర్ , ప్రస్తుత ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ వెంకట రాజా గౌడ్ సమగ్ర దర్యాప్తు చేసి, సాక్ష్యాలను ప్రవేశపెట్టారు. జిల్లా జడ్జి శ్రీమతి నీలిమ నిందితుడు ప్రవీణ్‌కు జీవిత ఖైదు మరియు రూ.5,000 జరిమానా విధించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారుఈ కేసు తీర్పులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెంకటేష్ , లైసోనింగ్ ఆఫీసర్ ఎస్ఐ విట్టల్ , సీడీఓ అశోక్ ప్రత్యేకంగా సహకరించారు.జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాసరావు, మాట్లాడుతూ,ఈ తీర్పు ద్వారా నేరస్తులకు గట్టి హెచ్చరిక లభించిందని, భవిష్యత్తులో ఎవరైనా నేరపూరిత చర్యలకు పాల్పడితే చట్టం ఎట్టి పరిస్థితుల్లోనూ వదలదని ప్రజలకు హామీ ఇస్తున్నాను అని అన్నారు.శిక్ష పడేందుకు కృషి చేసిన సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినంధించినారు.

## ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల జాప్యం

- గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అర్జీ చేసుకున్న వారికి ఇప్పటికీ అందని వైనం
- బీఆర్ఎస్ పై కోపం ప్రజలకు శాపంగా మారిందా.?
- లక్షలలో బిల్లులు, 60,000 తో సర్దుతున్న ప్రభుత్వాలు
- ఆసుపత్రి బిల్లు పై 70 శాతం అయిన ఇవ్వాలంటూ సామాన్యుల ఆవేదన
- 2సంవత్సరాలు గడిచిపోయిన ఇప్పటికి అందని సీఎంఆర్ఎఫ్ చెక్కులు




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ప్రజల అత్యవసర వైద్య అవసరాల కోసం ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ఇప్పుడు రాజకీయ కక్షల వేదికగా మారిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో దరఖాస్తు చేసిన లబ్ధిదారులకు కాంగ్రెస్ ప్రభుత్వం చెక్కులు ఇవ్వకుండా జాప్యం చేస్తూ వేలాది కుటుంబాలను ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది.ఆసుపత్రి బిల్లులు లక్షల్లో ఉన్నా, కాంగ్రెస్ ప్రభుత్వం గరిష్టంగా రూ.60 వేల వరకు మాత్రమే చెక్కులు జారీ చేస్తోందని లబ్ధిదారులు వాపోతున్నారు. ప్రైవేటు ఆసుపత్రులు లక్షలలో బిల్లులు వేస్తున్నాయని వాటిని చెల్లించి సాధారణ పౌరులు ఆర్థికంగా నష్టపోతు కుటుంబాలు గడవడమే గగనంగా మారుతుంది. సాధారణ ప్రజల కన్నీళ్లు ఎవరూ పట్టించుకోవడం లేదు. నూటికో కోటికో ఒక్కరికి మాత్రమే లబ్ధి కల్పిస్తూ, ఎక్కువ మందిని నిర్లక్ష్యం చేస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. రాజకీయంగా కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు తదితర బీఆర్ఎస్ నేతలపై విమర్శలు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి సహజమేనని కానీ ప్రజలకు అందాల్సిన సీఎంఆర్ఎఫ్ నిధులను అడ్డుకోవడం అసలు సరికాదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలకు ఇబ్బందులు ఎదుర్కొన్న పరిస్థితులు చాలా ఉన్నాయి కాబట్టి మార్పు కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రజలు ఎన్నుకున్నారు, అలాంటప్పుడు బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలు సీఎంఆర్ఎఫ్ అర్జీ పెట్టుకోగా ఇప్పటివరకు ఇవ్వకపోవడం బాధాకరమని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాలకులు రాజకీయ కక్షలు తీర్చుకోవడం వేరే విషయం, కానీ అది ప్రజల ప్రాణాలకు, ఆరోగ్యానికి నష్టం కలిగించే స్థాయికి వెళ్లకూడదని వారు హెచ్చరిస్తున్నారు.ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వేలాది కుటుంబాలు వైద్య ఖర్చుల కోసం ప్రభుత్వంపై ఆధారపడుతున్నాయి. ఇలాంటి సమయంలో సహాయ నిధుల జాప్యం వల్ల ప్రజలు అప్పుల బారిన పడుతున్నారని సామాజిక సంస్థలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. అప్పులు చేసి మరి ఆసుపత్రి బిల్లులు కట్టిన వారికి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి దాదాపు 70 శాతం వరకు అందిస్తే ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని కేవలం 60000/- ఇవ్వడంతో చాలామంది అప్పుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు ఒక్కసారి ఆలోచించి సామాన్యులకు అత్యంత మేలును కలిగించే ముఖ్యమంత్రి సహాయనిధి నుండి 70% నిధులు ఇచ్చే విధంగా మానవతా దృక్పథంతో నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నారు. ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న వాటిని తక్షణమే అందరు లబ్ధిదారులకు సమానంగా, న్యాయంగా చెక్కులు మంజూరు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రాధాన్యతను చాటుకోవాలని తెలంగాణ సమాజం కోరుతోంది.

# పేదలకు ఏది రక్షణ.?


## పెద్దలకు మినహాయింపేనా.?

- బేగంపేట విమానాశ్రయం చుట్టూ పేదలే కాదు,పెద్ద మనుషులు కూడా బోర్డు అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టారు
- పిచుక గుళ్ల పై బ్రహ్మాస్త్రం, సంపన్నులు పై చర్యలు శూన్యం - ఎయిర్ పోర్ట్ నోటిసులతో సామాన్యుల చర్చ ఘూటే ఎక్కింది.ఏ నోట విన్నా ఇదే మాట, అహ్మదాబాద్లో ఘటన, బేగంపేట అన్న నగర్లో చర్యలు
- దేవాలయాలకు కూడా డిఫెన్స్ ఎస్టేట్ అధికారులు నోటీసులు జారీ - ఇళ్ల నిర్మాణ అనుమతులు ఉన్నాయా అంటూ డిఫెన్స్ ఎస్టేట్ అధికారులు నిలదీత
- ఎయిర్ పోర్ట్ స్థలాన్ని కబ్జా అంటూ నోటిసులు, అనివార్య కారణాల వల్ల ప్రమాదం చోటు చేసుకుంటే ఎవరు బాధ్యులు అంటున్న డిఇఓ అధికారులు
- ఏటిసి చుట్టూ నిర్మాణాల ఎత్తు ఏ స్థాయిలో ఉండాలి, - మహేంద్ర హిల్స్ లో బాలంరాయ్,వైజయంతి కాలనీలకు ఎందుకు మినహాయింపు,వీరికి వర్తించవా ఎయిర్ పోర్ట్ రూల్స్



**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** మొన్నీమధ్య అహ్మదాబాద్ లో జరిగిన విమాన ప్రమాదాన్ని అడ్డుపెట్టుకుని బేగంపేట విమానాశ్రయం ఆనుకొని ఉన్న పలు బస్తీల్లో నిర్మాణం చేసుకున్న ఇండ్లను తొలగించేందుకు సికింద్రాబాద్ డిఫెన్స్ ఎస్టేట్ అధికారులు రెఢీ అవుతున్నారు.ఎయిర్ పోర్ట్ అథారిటీ అధికారులు వివరాలు ప్రకారం సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఉన్న ఒకట,రెండోవ వార్డు పరిధిలో ఫ్లయింగ్ జోన్ గా ఉన్న నాలుగు,ఐదు,ఆరు వార్డులకు చెందిన పలు కాలనీలు,బస్తీలో లక్షల జనాభా ఉన్నట్లు సమాచారం. అయితే బేగంపేట విమానాశ్రయాన్ని ఆనుకొని ఉన్న బస్తీలు బోర్డు ద్వారా ఏమైనా భవన నిర్మాణ అనుమతులు ఉన్నాయా లేదా అలాగే ఎయిర్ పోర్ట్ ఎన్వోసీలు ఉన్నాయా అంటూ
గొడలపై నోటిసులు ఉండడంతో స్థానికుల్లో భయాందోళనలు నెలకొన్నాయి.రెక్కాడితే గాని డొక్కాడని బక్కచిక్కిన బతుకులతో కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ, పౌరవిమానాల శాఖ అధికారులతో బెంబేలెత్తిపోతున్నారు ప్రజలు.

### గెజిట్ తో గజిబిజి అవుతున్న ప్రజలు..



ఎయిర్ క్రాఫ్ట్ డిమాలిషన్ ఆఫ్ అబ్ స్ట్రక్షన్ రూల్స్ -2025 పేరుతో పౌరవిమానయాన మంత్రిత్వ శాఖ జారీ చేసిన గెజిట్ తో కేంద్రంలో ఉన్న ఎన్డీయే ప్రభుత్వం నూతన చట్టాన్ని అమల్లోకి తీసుకొచ్చింది.ఈ కొత్త చట్టం వల్ల దేశంలో ఉన్న విమానాశ్రయం చుట్టూ పరిసరాల్లో బహుళ అంతస్తుల భవనాల ఎత్తును తగ్గించడమా లేదా పూర్తి స్థాయిలో నేలమట్టం చేసే విధంగా రూపకల్పన చేశారు.అయితే సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఉన్న రెండువ వార్డులో ఉన్న బస్తీలో బహుళ అంతస్తుల భవనాలు, భద్రతా ప్రమాణాలకు తగినట్లుగ లేవని, అలాంటి భవనాలకు డిఫెన్స్ ఎస్టేట్ అధికారులు నోటీసులు జారీ చేస్తున్నారు. అలాగే స్థానికంగా ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే రెండు మాసాల్లో తెలియజేయాలని ఎయిర్ పోర్ట్ అథారిటీ అధికారులు తెలిపారు.

### డిఇవో అధికారులు నోటీసులు జారీ..

బేగంపేట విమానాశ్రయం చుట్టూ రక్షణ శాఖకు చెందిన కొంత భూమిని ఆక్రమించి గూడు ఏర్పాటు చేసుకున్న వారికి డిఫెన్స్ ఎస్టేట్ అధికారులు నోటీసులు జారీ చేస్తున్నారు.సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధిలోని జనరల్ ల్యాండ్ రికార్డ్స్ కు చెందిన సివిల్ సర్వే నెంబర్ 606 లో 2.71 ఎకరాల బీ-4కి చెందిన స్థలం ఉంది.ఈ భూమి కి కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ ఓనర్ గా ఉన్న విషయం విదితమే! దీనిలో 1,306 చదరపు మీటర్ల స్థలం ఆక్రమణకు గురైంది.ఈ భూమిలో పలు దేవాలయాలు, వ్యాపార సముదాయాలు వెలిసాయి. వీటిని వీలైనంత త్వరగా తొలగించాలని, పబ్లిక్ ప్రెమిసెస్ యాక్ట్ ప్రకారం నోటిసులు జారీ చేశారు.

### పేదల సంగతి ఓకే,పెద్దల పై చర్యలేవీ..

సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఉన్న ఆరో వార్డులో రత్న కొ-అపరేటివ్ హౌసింగ్ సొసైటీ బీ- 2 క్లాసిఫ్కేషన్ కి చెందినది.కానీ ఈ సొసైటీ పూణ కార్యాలయంలో
లే అవుట్ అప్రొవల్ పొందింది. సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డులో మాత్రం రాజముద్ర పడలేదు ? నలఫ్బై శాతం స్థలాన్ని గిఫ్ట్ ప్రక్రియ ఆగిపోయింది.అయితే రత్న కొ-అపరేటివ్ హౌసింగ్ సొసైటీ లో మాత్రం బోర్డు ఎటువంటి అధికారికంగా అనుమతులు మంజూరు చేయలేదు.అయిన కూడా పదుల సంఖ్యలో భవన నిర్మాణాలు చేపట్టారు.మరో విషయం ఏమిటంటే కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఉన్న మహేంద్ర హిల్స్ గుండె కాయ లాంటిది కంటోన్మెంట్ కి. ఈ ప్రాంతంలో బాలం రాయ్ వైజయంతి కాలనీలో వ్యాపారవేత్తలు,మేధావులు, రాజకీయనాయకులు, ఐఏఎస్, ఐపిఎస్ వివిధ క్యాడర్లకు చెందిన అధికారులు భారీ భవనాలు నిర్మించారు.

గత ఐదేళ్లల్లోనే వందల కొద్దీ భారీ నుంచి అతి భారీ సంఖ్యలో భవనాలు వెలిశాయి.ఎయిర్ క్రాఫ్ట్ డిమాలిషన్ ఆఫ్ అబ్ స్ట్రక్షన్ రూల్స్ 2025 వీరికి వర్తించవా ? బోర్డు అనుమతులు ఒకల ఉంటే, గ్రౌండ్లో మాత్రం మరోలా ఉంటాయి.అంటే పరిమితికి మించి బహుళ అంతస్తులు చేపడుతున్న కూడా ఇటు కంటోన్మెంట్ బోర్డు అధికారులకు,అటు ఎయిర్ పోర్ట్ అథారిటీ అధికారులకు కానరావ ఈ నిర్మాణాలు అంటూ ప్రశ్నిస్తున్నారు సామాన్యులు.వీటి పై ఏ రాజకీయ నాయకుల నోట మాట రాదు రాలేదు అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కంటోన్మెంట్ ప్రాంత ప్రజలు.

## డీ.ఎస్పీగా ఎంపికైన చిట్ల ఆదిశేషరెడ్డి

**- కృషి ఉంటే ఏదైనా సాధ్యం అని నిరూపించిన యువ కెరటం**



జనగామ(ప్రశ్న న్యూస్) జనగామ జిల్లా, లింగాల గణపురం మండలం, నెల్లుట్ల గ్రామానికి చెందిన చిట్ల దేవేందర్ రెడ్డి , కుమారుడు చిట్ల ఆదిశేషరెడ్డి పట్టుదలగా చదివి ఉన్నతమైన గ్రూప్ వన్ పరీక్షలు రాసి, ఉత్తీర్ణుడై ఇప్పుడు డీఎస్పీగా ఎంపికయ్యాడు. తల్లిదండ్రులు దండ్రులు పులకించిపోయారు. గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## సింగరేణి ఉద్యోగులకు కోల్ ఇండియా దసరా బోనస్

**- వెల్లడించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి**




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** సింగరేణి ఉద్యోగులకు కోల్ ఇండియా దసరా బోనస్ను ప్రకటించింది. ఉద్యోగుల పనితీరు ఆధారిత ప్రోత్సాహకాన్ని అందజేయనున్నట్లు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. కోల్ ఇండియా, దాని అనుబంధ సంస్థల్లోని 2.09 లక్షల మంది కార్మికులు, సింగరేణి కాలరీస్లోని 38,000 మంది కార్మికుల కృషికి గుర్తింపుగా ఒక్కొక్కరికి రూ. 1,03,000 చొప్పున పనితీరు ఆధారిత ప్రోత్సాహకాన్ని అందజేయనున్నట్లు కిషన్ రెడ్డి శుక్రవారం వెల్లడించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ, కార్మికుల సంక్షేమంపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని అన్నారు.

తమ ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమం కోసం అనేక చర్యలు తీసుకుందని పేర్కొన్నారు. ఇందులో ఉద్యోగుల బీమా కవరేజీని రూ. 1 కోటికి పెంచడం ద్వారా వారి కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలిచామని తెలిపారు. ఉద్యోగులు ఎలాంటి బీమా ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. శాశ్వత ఉద్యోగులు కానివారికి కూడా బీమా రక్షణ కల్పించామని చెప్పారు.తమ నిర్ణయాలు ఉద్యోగుల సమగ్ర సంక్షేమం వైపు ఒక ముందడుగు అని కిషన్ రెడ్డి అభివర్ణించారు. ఎక్స్గ్రేషియాను కూడా రూ. 15 లక్షల నుంచి రూ. 25 లక్షలకు పెంచిన విషయాన్ని గుర్తు చేశారు. కోల్ ఇండియా, దాని అనుబంధ సంస్థలలో సీఎండీ నుంచి కార్మికుడి వరకు అందరికీ డ్రెస్ కోడ్ తీసుకువచ్చామని తెలిపారు. పండుగ సమయంలో ప్రభుత్వం ప్రకటించిన ఈ పనితీరు ప్రోత్సాహకం ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పాలనకు నిదర్శనమని అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దార్శనిక నాయకత్వం, మార్గనిర్దేశనం తమకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయని కిషన్ రెడ్డి అన్నారు. కోల్ ఇండియా పరివార్ భారతదేశం యొక్క బలాన్ని నిరూపించిందని ఆయన కొనియాడారు. కొత్త ప్రమాణాలను నెలకొల్పడానికి, ప్రతి ఒక్కరికీ సురక్షితమైన భవిష్యత్తును నిర్మించడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. నరేంద్ర మోదీ 'సంస్కరణ, పనితీరు, పరివర్తన' అనే మంత్రం బొగ్గు రంగాన్ని సరికొత్త సంకల్పంతో ముందుకు తీసుకు వెళ్లడానికి ఊతమిస్తుందని ఆయన పేర్కొన్నారు.

## నా విషయం తేల్చకుంటే

# జీవసమాధి అవుతాను

**- మాజీ డీఎస్పీ నళిని**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) వచ్చే నవమి లోపు తన విషయం తేల్చకపోతే మరణమే శరణ్యమని, జీవసమాధి అవుతానని మాజీ డీఎస్పీ నళిని అన్నారు. తెలంగాణ ఉద్యమం సమయంలో ఆమె తన పదవికి రాజీనామా చేసిన విషయం విదితమే. మరణ వాంగ్మూలం పేరుతో ఆమె తన సామాజిక మాధ్యమాల్లో గత వారం రోజులగా పలు పోస్టులు పెడుతూ వస్తున్నారు. తాజాగా శుక్రవారం మరో పోస్టును విడుదల చేశారు. తన సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టించుకోవడం లేదని ఆమె ఆరోపించారు. తన మరణ వాంగ్మూలాన్ని ఆర్డీవోతో నమోదు చేయించడం మినహా ఇప్పటివరకు చేసిందేమీ లేదని విమర్శించారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో మృతి చెందిన రేవతి కుటుంబాన్ని ఆదుకోవడానికి వారికి వారం రోజులు కూడా పట్టలేదని, కానీ తన విషయంలో సంవత్సరాల తరబడి కావాలనే జాప్యం చేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఏ అధికారిని అయినా సస్పెండ్ చేస్తే ఆరు నెలల్లోపు విచారణ పూర్తి చేయాలని ఆమె తెలిపారు. విచారణ సమయంలో 1/3 లేదా 1/2 జీతాన్ని జీవన భృతి కింద ఇవ్వవలసి ఉంటుందని అన్నారు. అలా ఇవ్వకపోవడం నేరం కిందకు వస్తుందని ఆమె పేర్కొన్నారు. ముఖ్యమంత్రికి తాను 21 నెలల కిందట ఇచ్చిన నివేదికపై ఇంకా చర్యలు తీసుకోకుండా ఉన్నారని ఆమె వాపోయారు.

## రాష్ట్ర హెూదా కోసం లడఖ్లో అల్లర్లు

**- సోనమ్ వాంగ్చుక్ అరెస్టు**



లేహ్ (ప్రశ్న న్యూస్) లడఖ్ రాష్ట్రాన్ని సాధించేందుకు ఉద్యమిస్తున్న కార్యకర్త సోనమ్ వాంగ్చుక్ను పోలీసులు అరెస్టు చేశారు. లడఖ్లో చోటుచేసుకున్న అల్లర్లకు కారకుడిగా సోనమ్ను పేర్కొంటున్నారు. యువతను ఆయన రెచ్చగొట్టారని ఆరోపణలు ఉన్నాయి. రెండు రోజుల క్రితం వాంగ్చుక్ చేసిన ప్రకటనల వల్లే లెహ్ ప్రాంతంలో హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయని కేంద్ర ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపింది. ప్రభుత్వ వర్గాల సమాచారం ప్రకారం, ఆయనపై బెయిలుకు అవకాశం లేని జాతీయ భద్రతా చట్టం (ఎన్ఎస్ఏ) కింద అభియోగాలు మోపారు. లడఖ్లో జరిగిన అల్లర్లలో నలుగురు మృతి చెందగా, సుమారు 90 మందికి పైగా గాయపడ్డారు. ఈ నేపథ్యంలో పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు.వాంగ్చుక్ రెచ్చగొట్టే వ్యాఖ్యలే ఈ ఘర్షణలకు కారణమని కేంద్ర హెూంమంత్రిత్వ శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది. 24 గంటలు గడవకముందే 'ది స్టూడెంట్స్ ఎడ్యుకేషనల్ అండ్ కల్చరల్ మూవ్మెంట్ ఆఫ్ లడఖ్' రిజిస్ట్రేషన్ను హెూం వ్యవహారాల మంత్రిత్వ శాఖ రద్దు చేసింది. ఆ తర్వాత రోజే ఆయన అరెస్టు జరిగింది. మరోవైపు, లడఖ్ ఆందోళనలకు తానే కారణమని కేంద్ర హెూంమంత్రిత్వ శాఖ పేర్కొనడాన్ని వాంగ్చుక్ ఖండించారు. అసలు సమస్యను పక్కనపెట్టి తనను బలిపశువును చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ఏమాత్రం సమంజసమైన నిర్ణయం కాదని ఆయన వ్యాఖ్యానించారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588